

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 3 జనవరి 2026    పేజీలు 8


## సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** 2026 సంవత్సరంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు జిల్లా అధికారులు కలసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,కలెక్టరేట్ ఏ.ఓ సువర రాజ్ కలెక్టరేట్ పర్యవేక్షకులు,నాల్గవ తరగతి ఉద్యోగ సంఘం నాయకులు,జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, తహశీల్దార్లు, టీఎన్జీవోస్ నాయకులు కలెక్టరేట్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్, ట్రెసా సమక్షంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కేక్ కట్ చేసి 2026 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకున్నారు. జిల్లా అధికారులు సిబ్బంది కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాలలు, ఉద్యోగులు, టవల్స్ బెడ్ షీట్స్, బ్లాంకెట్స్, బుక్స్ పెన్నులు వాటర్ బాటిల్స్ జిల్లా పూల బొకేలు అందజేస్తూ కలెక్టర్ విజయేందిర బోయికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ నూతన ఉత్సాహంతో నూతన సంవత్సరంలో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ యూనియన్ల క్యాలెండర్, డైరీలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలియజేశారు.

## తనిఖీలు జరుగుతున్నాయే కానీ

# మార్పు లేదు



- పెద్దకొత్తపల్లి పీహెచ్‌సీ దుస్థితిపై ప్రజల ఆవేదన
- స్వీపర్ లేదు ల్యాబ్ టెక్నీషియన్ లేడు, పెద్దకొత్తపల్లి ప్రభుత్వ వైద్యం అస్తవ్యస్తం
- వచ్చి చూసి వెళ్లడమేనా? పెద్దకొత్తపల్లి పీహెచ్‌సీపై మండల ప్రజల ప్రశ్నలు
- వర్షం పడితే కురుస్తున్న ఆసుపత్రి నాణ్యమైన వైద్యం కలేనా ?
- తనిఖీలకే పరిమితమా పెద్దకొత్తపల్లి పీహెచ్‌సీపై విమర్శలు ?
- పెద్దకొత్తపల్లి పీహెచ్‌సీపై మండల ప్రజల ప్రశ్నలు

**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్యాధికారి కే. రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆసుపత్రి రికార్డులను పరిశీలించిన ఆయన, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలపై ఆరా తీసి, ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. అయితే జిల్లా వైద్యాధికారి తనిఖీ చేసినప్పటికీ, ఆసుపత్రిలోని మౌలిక సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస అవసరమైన స్వీపర్ కూడా లేకపోవడం ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది. స్వీపర్ పోస్టు ఖాళీగా ఉండటంతో వైద్యులు, నర్సులే ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేసుకుంటున్న పరిస్థితి నెలకొందని, ఇది ప్రభుత్వ వైద్య వ్యవస్థ దయనీయ స్థితిని చాటుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు ఖాళీగా ఉండటం మరో పెద్ద సమస్యగా మారింది. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన రక్త పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించే సిబ్బంది లేకపోవడంతో ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో పేద రోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. వర్షం పడితే పైకప్పుల నుంచి నీరు కారుతుండగా, మందులు భద్రపరిచే గది పూర్తిగా తడిసి దుర్వాసనతో దర్శనమిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నాణ్యమైన వైద్యం ఎలా అందుతుందన్న ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నమవుతున్నాయని అంటున్నారు. అధికారులు వచ్చి తనిఖీలు చేసి వెళ్తున్నారు తప్ప, సమస్యలు పరిష్కారమవడం లేదు. తనిఖీ చేసినప్పుడు అయినా ఈ సమస్యలు ప్రభుత్వ దృష్టికి వెళ్లాలి కదా?” అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. వైద్యం దేవుడికి ఎరుక, ఆసుపత్రిలో ఊరుకునే వాళ్లు లేక వైద్య సిబ్బంది ఓర్చుకుంటూ పని చేయాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ల్యాబ్ టెక్నీషియన్‌ను నియమించాలని,

మిగతా 2లో

## విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి

- సైన్స్ అంటే నాకు చాలా ఇష్టం
- ఇన్‌ఛార్జీ కలెక్టర్‌గా ఇక్కడికి రావడం అదృష్టం
- జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని, ఇలాంటి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలతో వారి ప్రతిభ కనబడుతుందని నారాయణ పేట జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. తనకు సైన్స్ అంటే చాలా ఇష్టం అని, అలాగని మిగతా సబ్జెక్టులు ఇష్టం లేదని కాదు అని అన్నారు. తాను ఓ ఇంజినీర్ అని ఆయన తెలిపారు. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణ పేట మండలంలోని జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ( సైన్స్‌ఫేర్) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైజ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్‌ఫేర్‌ను ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న తనకు నారాయణపేట జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారని, ఈ రోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఇలాంటి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. తనకూ ప్రయోగాలు చేయడం చిన్నప్పటి నుంచి అలవాటు అని, చిన్నపుడు తమ ఇంట్లో ఒక ఎలక్ట్రీషియన్ స్విచ్ బోర్డు కనెక్షన్ ఇవ్వడం చూసి తాను స్విచ్‌బోర్డు రిపేర్ చేశానని, కానీ అప్పుడు బోర్డ్ మొత్తం కాలిపోయిందని చెప్పారు. చిన్నప్పటి నుంచి చిన్న చిన్న ప్రయోగాలు చేస్తుండాలని, ఫెయిల్ అయినా నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాటిల్‌కి రంధ్రాలు పెట్టి నీళ్ళు ఎంతశాతం బయటికి వెళ్తాయో పరీక్షించాలన్నారు. చదువు పరంగా విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతి, సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు ఎక్కువ సమయం తరగతి గదుల్లో గడపాలని ఆయన సూచించారు. జిల్లాకు చెందిన విద్యార్థులు ఎక్కడో శ్రీహరి కోటకు వెళ్లాల్సిన అవసరం లేదని, మన జిల్లా (కొడంగల్ నియోజక వర్గం)లోని కోస్గిలోనే వచ్చే విద్యా సంవత్సరం లోపు బిర్లా ప్లానిటోరియం ఏర్పాటు అవుతుందని, అలాగే దౌల్తాబాద్‌లో సైన్స్ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తు అంతా మీదే అని, తల్లిదండ్రుల కల నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఆయన సూచించారు. బావి భారత శాస్త్రవేత్తలుగా జిల్లా విద్యార్థులుఎదిగినోబెల్ బహుమతి సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ఆకాంక్షించారు. అంతకు ముందు రోడ్డు భద్రత మాసోత్సవాలు - 2026 పోస్టర్లను ఆర్టీవో మేఘా గాంధీతో కలిసి ఇన్ ఛార్జీ కలెక్టర్, అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే రహదారి

మిగతా 2లో

## రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు

### - 31 వరకు పోలీస్ 30 యాక్ట్ - సీనియర్ ఎస్పి డి జానకి



**పాలమూరు సూర్య న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని సీనియర్ ఎస్ పిడి జానకి అన్నారు. రోడ్డుభద్రత మాసఉత్సవంలో భాగంగా శుక్రవారం ఆమెజిల్లా పోలీస్ కార్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన పోస్టర్లను సంబంధిత పోలీస్ అధికారులు, ట్రాఫిక్ అధికారులతో కలిసి విడుదల చేశారు. మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ రెడ్డితో కలిసి బైపాస్ రోడ్డులో ప్రమాదాలకు గల కారణాలను పరిశీలించారు. రాంగురోట్లో ప్రయాణాల వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే డివైడర్ కట్టింగ్లను మూసివేయాలని నిర?యించారు. బైపాస్ ప్రాంతంలో ట్రాఫిక్ నిఘాను మరింత కట్టు దిట్టం చేసి రాంగ్ రూట్లో ప్రయాణించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పాదాచార్యులు, ద్విచక్ర వాహనదారులు, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని రోడ్డు భద్రతా ప్రతిఒక్కరు బాధ్యతగా గుర్తించాలని సూచించారు. అదనపు డీఎస్పి. ఎన్బి.రత్నం ఏ.ఆర్.అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు గిరిబాబు, సిఐలు, ట్రాఫిక్ ఎస్ఐలు పాల్గొన్నారు. జనవరి 31 వరకు 30 పోలీస్ ఆక్ట్ అమలు శాంతి భద్రతల పరిరక్షణ ద ృష్ట్యా ఈనెల 31 వరకు జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని శుక్రవారం సీనియర్ ఎస్పీ. డి జానకి ఒక ప్రకటనలో తెలిపారు.

మిగతా 2లో

# విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి

(మొదటిపేజీ తరువాయి)

భద్రత నియమాలు పాటిస్తామని అందరూ సామూహిక ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ తో కలిసి ఇన్స్ ఫైర్ అవార్డ్స్ - 2024- 25 కు సంబంధించిన ప్రదర్శనలను ప్రారంభించారు. సౌర సైకిల్, బజ్ వైర్, అంబులెన్స్ లైన్ క్లియర్, ఆటోమేటిక్ ఇంజన్ లాకింగ్ సిస్టం, ఫ్లడ్ ప్రొటెక్ట్ హోమ్, స్మార్ట్ షూ, సీలింగ్ డస్ట్ క్యాచర్ విత్ అంబ్రెల్లా, ఆటోమేటిక్ ఫాగ్ మేకర్ మిషన్, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, రి ఫారెస్టేషన్ విత్ డ్రోన్, పచ్చిరొట్టెల ఎరువులు, సూక్ష్మ జీవ నాశని - కలుపు మొక్కల తీసివేత ప్రయోగాలను కలెక్టర్ ప్రతీక్ జైన్ తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఒ మొగులప్ప, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, ఎంపీపీ శివారెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, ఆర్డీవో నెంబర్ పోషల్ రాజేష్, ఏం ఓ వో విద్యాసాగర్, సీఎంఒ రాజేంద్ర కుమార్, ఎంఈఓలు బాలాజీ, ఆంజనేయులు, క ృష్ణా?రెడ్డి, వెంకటయ్య, మధ్యాహ్న భోజన పథకం సమన్వయకర్త యాదయ్య శెట్టి, ప్రవేట్ పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. సుదర్శన్ రెడ్డి, ట్రెస్మా రాష్ట్ర కార్యదర్శి రాజేష్ కుమార్, తపస్, పి ఆర్ టి యు సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిల్లాకు చెందిన జీ హెచ్ ఎంలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత నిబంధనలు పాటించాలి



**అడ్డాకుల, సూర్య న్యూస్:** జాతీయ రహదారి భద్రత నిబంధనలు పాటించాలని అడ్డాకుల ఎస్ ఐ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అడ్డాకుల మండల పరిధిలోని కందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత పట్ల ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రహదారి భద్రత నియమ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, సెల్ ఫోన్ ఉపయోగించి వాహనాలు నడుపరాదని, అతివేగం తో ప్రయాణించకూడదని , అధిక లోడ్ వేయవద్దని సూచించారు. రోడ్ భద్రతా పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలని, ఇతరులకు అవగాహన చేయాలని, కోరారు. ప్రమాదాలకు సంభందించిన వీడియో లు ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు వివరించారు.ఆ తర్వాత కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రమాదాల నివారణకు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మురళి , ప్లాజా మేనేజర్ కార్తిక్, రూట్ ఇంచార్జీ కిషోర్ రెడ్డి, సేఫ్టీ ఇంచార్జీ రఘునందన్ గౌడ్, షిఫ్ట్ ఇంచార్జీ సురేందర్ రెడ్డి, రూట్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## జినుగారాల గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



**దేవరకద్ర సూర్యన్యూస్:** దేవరకద్ర మండల పరిధిలోని జీనగారాల గ్రామంలో. గ్రామ సర్పంచ్ కుమ్మరి నాగమ్మ సాయిలు. నేడు శుక్రవారం గ్రామంలోని ఇళ్ల మధ్యన మరియు ఇంటి పక్కన ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలు వైర్లు తొలగించి రోడ్డు కిరువైపులా. నూతన విద్యుత్ స్తంభాలను వైర్లను ఏర్పాటు చేయడం జరిగినది.వారు తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని వారు తెలియజేశారు.

## విద్యార్థులకు యూనిఫాం పంపిణి



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని నేరేడగంలో ఎస్సి రెండవ వాడలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పిల్లలకు యూనిఫాంలను గ్రామ సర్పంచ్ దాసరి వెంకటమ్మశ అందజేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో మౌలిక సదుపాయాలు గురించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం, గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారం అందించాలనిసూచించారు. అదేవిధంగా అంగన్వాడి టీచర్ సుశీలమ్మ అంగన్వాడి సెంటర్లో ఉన్న నీటి సమస్య, కాంపౌండ్ వాల్ సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ సర్పంచ్ స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు డీ. ప్రకాష్, గుడిసె నరసింహ, వెంకటేష్, వెంకమ్మ, క ృష్ణ? తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్ఐ విక్రమ్ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో రోడ్డు భద్రతా మాసోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలపై అందరికీ అవగాహన కల్పించేందుకు,ఈ నెల1వ,తేదీ నుంచి 31వ,తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహిస్తామని,యువకులకు రోడ్డు భద్రతపై అవగాహన, ద్విచక్ర వాహనదారులకు, ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తామని,( ప్రమాదాలను అరికట్టడం ,వాహనాలు నడపడం, అతివేగం వల్ల దుష్పరిణామాలు, ఆ తర్వాత ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందనే అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నామన్నారు. తాగి వాహనాలు నడిపేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపిన నాలుగవ తరగతి ఉద్యోగులు



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** నాల్గవ తరగతి ఉద్యోగుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ని శుక్రవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ మీరు ఈ సంవత్సరం ఆయురారోగ్యాలతో ఉండి మీ యొక్క విధులను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు అదేవిధంగా మీకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఎవరైనా సతాయించిన నా ద ృష్టికి తీసుకురావాలని చెప్పడం జరిగింది. అధ్యక్షుడు ఏ నరేందర్ కార్యదర్శి టి రామక ృష్ణ? రాజశేఖర్ రాధా శ్రీనివాస్ బాబర్ చంద్రయ్య నవాజ్ క ృష్ణ?య్య బిక్షపతి ఎల్లమ్మ మల్లేష్ శ్రీను తిరుపతమ్మ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

పోలీస్ శాఖ అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించరాదని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. టెట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు నేటి నుండి ఈనెల 20వ తేదీ వరకు జిల్లా పరిధిలో జరగనున్న టీజీటెట్ పరీక్ష కేంద్రాలలో 163 బి.ఎన్.ఎస్. ఎస్.అమలులో ఉంటుందని, ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురుకు మించి గుమి కూడా రాదని ప్రకటనలో తెలిపారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, మైకులు, డిజేలతో ఊరేగింపులు జరపకూడదని, పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసి ఉంచాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం తో పాటుట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు, పోలీసులకు పూర్తిసారి స్థాయిలో సహకరించాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## తాడూరులో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులకు నోట్బుక్స్ పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్పై వెంకట్ రెడ్డి , ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ డీఈ హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులకు గురుకుల మెటీరియల్ బుక్స్ను సాయి , రమేష్ డొనేట్ చేయగా, వారి సేవలను ప్రశంసిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయ బ ృందం సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏలటి అలివేల ఎల్లయ్య , ఉప సర్పంచ్ కటికం అశోక్ గౌడ్ , వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచ్ అంజనమ్మ చంద్రయ్య , మాజీ ఎంపిటిసి శ్యామల సలేశ్వరం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య , శివారెడ్డి , తిమ్మారెడ్డి , జాంగిర్ , మేడిపల్లి శివ , ఏలటి రాజేష్ పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్:** నాగర్కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ మరియు %ణజుూ% చేతుల మీదుగా ఎస్ జి టి యు క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరు మరియు %ణజుూ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పెద్ద ఎత్తున %ూ+౦% ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి రమేష్ గారు, ప్రధాన కార్యదర్శి రాజేందర్, గౌరవ అధ్యక్షులు ఇద్రిష్గారు, మహిళా అధ్యక్షులు వనజ గారు, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నిత్యం మీసేవ సెంటర్లను తనిఖీ చేయాలి

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ ఆర్డిఓ నవీన్ తో పాటు కలిసి అన్ని మండలాల తహశీల్దార్ తో డిప్యూటీ తహశీల్దార్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తో వీడియో కానరేన్స్ తీసుకోవడం జరిగింది అన్ని మండల కేంద్రాల్లో గల మీసేవ సెంటర్లను రెగ్యులర్గా పరిశీలించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అధిక మొత్తములో డబ్బులు తీసుకోకుండా అన్ని మండలాల పైసలు వారి నియంత్రణలో మీసేవ సెంటర్ల నిర్వాహకులను ఉంచుకోవాలని నిత్యం సెంటర్లను పరిశీలించాలని సూచించడం జరిగింది సిఎం మరియు కలెక్టరు ప్రజావాణి పెండింగ్ ధరఖాస్తు లను పరిష్కరించాలని అలాగే 22%ూ% లో ఫాం 1 మరియుఫాం 2 మళ్లీ వొకసారి పరిశీలించాలని, భూ భారతి ధరఖాస్తు లను త్వరగా క్లియర్ చేయాలని మరియు ఎన్నికల ఓటరు గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



**గోపాల్పేట సూర్య:** సావిత్రిబాయిపూలే జయంతి పురస్కరించుకొని మండలంలోని మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు మండల విద్యాధికారి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఆయేషా అంజుమ్ హాజరయ్యారు సావిత్రిబాయి చిరపడానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆమె చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కర?శ్రీ భాస్కర్ నాయక్ ఉన్నారు శోభారాణి రాధా షహతాజ్ భవదీప్త సంధ్యారాణి వరలక్ష్మి సుస్మిత ఆరోగ్యం కవిత లకు సన్మానం చేశారు.

## రాములోరిని దర్శించుకున్న సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆశాదీప్ రెడ్డి



**చారకొండ, సూర్యన్యూస్:** రాష్ట్రంలో రెండవ అపర భద్రాద్రిగా పేరుగాంచిన శిరసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు కాయితి ఆశాదీప్ రెడ్డి దంపతులు శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆశాదీప్ రెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు, శిరసనగండ్ల సర్పంచ్ రామస్వామి, ఉప్సర్పంచ్ కల్లు సురేందర్ రెడ్డి శాలువతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు కల్లు ముత్యాలమ్మ, గైరాన్తోండా, రామచంద్రాపురం, కమాల్ పూర్ సర్పంచులు బోడి శివరాం నాయక్ , జ్యోతి మాధవ రెడ్డి , రవికుమార్. కాంగ్రెస్ నాయకులు సిద్ధార్థ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలు జరుగుతున్నాయే కానీ మార్పు లేదు

(మొదటిపేజీ తరువాయి)

స్వీపర్ పోస్టును భర్తీ చేయాలని, అలాగే శిథిలావస్థలో ఉన్న భవనాన్ని పరిశీలించి నూతన ఆసుపత్రి భవనాన్ని మంజూరు చేయాలని మండల ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో మంత్రి జూపల్లి కృష్ణా?రావు స్పందించి సమస్యను పరిష్కరిస్తే కృతజ్ఞతలు తెలుపుతామని, లేదంటే ఇంకా ఎంతకాలం వేచి చూడాల్సి వస్తుందోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## జిఎంఆర్ సేవ సమితి ద్వార ఆర్థిక సహాయం అందేలా చూస్తాం



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బండర్ పల్లి గ్రామానికి చెందిన జాఫర్ గత నెల లో యాక్సిడెంట్ కు గురై హాస్పిటల్లో చికిత్స పొంది డిశ్చార్జి అయి స్వగ్రామానికి వచ్చిన బాధితుని ఇంటి వద్దకు డాక్టర్ జానకిరామ్ మండల కాంగ్రెస్ నాయకులు లాలుకోట మోయిన్ వెళ్లి ఆయనను పరామర్శించారు. ఇట్టి విషయమును ఎమ్మెల్యే అన్న జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్తాం అదేవిధంగా జిఎంఆర్ సేవ సమితి నుండి ఆర్థిక సహాయం అందే విధంగా చూస్తామని వారు బాధితునికి ధైర్యం ఇచ్చారు అదే విధంగా ఎమ్మెల్యే సహకారం తో ముఖ్యమంత్రి సహాయ నిది నుండి కూడా సహాయం అందేలా చూస్తామని కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పారు.

## ఘనంగా ఆరోగ్య పోషణ దినోత్సవం



**సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలోనీ అంగన్‌వాడీ కేంద్రం-3లో గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవం (విహెచ్ఎన్డి) మరియు (ఏఎల్ఎమ్ఎస్ సి)(అంగన్వాడి లెవల్ మానిటరింగ్ అండ్ సపోర్ట్ కమిటీ సమావేశం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యపరిరక్షణపై ప్రత్యేక అవగాహన కల్పించారు.? పౌష్టికాహార పంపిణీ లబ్ధిదారులకు ఒక పూట భోజనంతో పాటు, టీహెచ్ఆర్(టేక్ హోమ్ రేషన్) కింద పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిన్నారుల ఎదుగుదల కోసం అందించే పౌష్టికాహారం ప్రాముఖ్యతను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బిచ్చన్న, ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొనీ ఏఎల్ఎంఎస్ సి కమిటీ సభ్యులు కేంద్రం పనితీరును, అందుతున్న సేవలను సమీక్షించి ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం గర్భిణులు మరియు శిశువుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిచ్చన్న ఉపసర్పంచ్ సుదర్శన్ వీరితో పాటు అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి,ఆశా కార్యకర్తలు ఉమ, ఈశ్వరమ్మ, బాలమణి, అమూల్య,గర్భిణులు, బాలింతలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సేవాభావం పెంపొందించుకోవాలి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** విద్యార్థులు సేవాభావం పెంపొందించుకోవాలని ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ రెండవ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సేవాభావం పెంపొందించేందుకు ఎన్ఎస్ఎస్ ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. కళాశాల విద్యార్థులు గ్రామంలో పరిసరాలు పరిశు భ్రం చేయడం, గ్రామస్తులకు నిరక్షరాస్తులకు అక్షరాస్యత విలువ గురించి తెలియజేయడం వంటి విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్న నరసింహులు మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యాతో పాటు సేవ భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మాజీ సర్పంచ్ మహమూదా మహిముద్ మాట్లాడుతూ గతంలో డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేసిన సేవా కార్యక్రమాలు ఇప్పటికీ గ్రామంలో గుర్తున్నట్లు గుర్తు చేశారు. గ్రామంలో చెట్లు నాటడం వలన అవి ఇప్పుడు ప్రస్తుతం పెద్దగా కావడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామ ఉప సర్పంచ్ ,వార్డు మెంబర్లు ,మరియు కళాశాల అధ్యాపకులు ,సిబ్బంది ,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ లను పరిశీలించిన కమిషనర్



**ఆత్మకూరు/సూర్యన్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శశిధర్ పట్టణంలోని వివిధ పోలింగ్ బూత్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా బూతులలో గల మౌలిక సదుపాయాల గురించి పరిశీలించారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల దృశ్య ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తీసుకునే చర్యలను గురించి వార్డు అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీలు

**- రైతులకు సరిపడా యూరియా నిల్వలు సిద్ధం: అనవసర ఆందోళన వద్దు**



**ఐజ సూర్య న్యూస్ :** అలంపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎరువుల లభ్యత మరియు పంపిణీ తీరును పర్యవేక్షించేందుకు జిల్లా వ్యవసాయ అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇందులో భాగంగా అయిజ పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో ఉన్న నిల్వలను, విక్రయాల రికార్డులను పరిశీలించి, రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుత సాగు సీజన్‌కు సంబంధించి జిల్లాలోని అన్ని మండలాల్లో రైతులకు తగిన మోతాదులో యూరియా మరియు ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఎక్కడా ఎరువుల కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొంతమంది ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉందని, అటువంటి మాటలు నమ్మి రైతులు అనవసరంగా ఎక్కువ మొత్తంలో ఎరువులను నిల్వ చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. రైతులు తమ అవసరానికి అనుగుణంగా ఎరువులను పొందేందుకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించాలని ఆయన సూచించారు. ఎరువుల కొనుగోలు కేంద్రాలకు వచ్చే సమయంలో రైతులు తమ ఆధార్ కార్డుతో పాటు పొలం పాస్‌బుక్ వెంట తీసుకురావాలని కోరారు. కేంద్రాల్లో రైతుల వివరాలను పక్కాగా నమోదు చేసిన తర్వాతే యూరియా బస్తాలను అందజేయడం జరుగుతుందని వివరించారు. ఈ పద్ధతి ద్వారా అర్హులైన ప్రతి రైతుకు ఎరువులు పారదర్శకంగా అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అధిక ధరలకు విక్రయించినా లేదా నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరవేస్తాం : బిజెపి ముఖ్య నాయకులు



**ఆత్మకూరు /సూర్యన్యూస్:** భారతీయ జనతాపార్టీ ఆత్మకూర్ మున్సిపల్ అధ్యక్షులు మండ్ల సురేష్ అధ్యక్షతన రాబోవు మున్సిపల్ ఎన్నికలపై సన్నాహక సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకోసం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని అందుకు అనుగుణంగా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల ద్వారా అభ్యర్థుల అభిప్రాయ సేకరణ చేయటం జరిగింది. ఆత్మకూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ లోపారికారి ఒప్పందంలో భాగంగా బిజెపి పార్టీ ఎదుగుదలను చూసి ఓర్చుకోలేక ,ఆ పార్టీలో కొంతమంది మేధావులు బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు కలిసి పోటీ చేస్తునాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మున్సిపల్ ఎలక్షన్ లో ఆత్మకూరు మున్సిపాలిటీలో పదికి పది వార్డులు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన నారాయణ పేట జిల్లా ఉపాధ్యక్షుడు మెర్వ రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి ఏ ఒక్క పార్టీతో పొత్తు పెట్టుకునే అవసరం లేదు గత 10ఏళ్లలో బిఆర్ఎస్ పాలనలో ఆత్మకూరుకు జరిగిందేంలేదని ఆత్మకూర్ ప్రజలకు తెలుసు, ఈమధ్య కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు లోపారికారి ఒప్పందంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయి ఈ కాంగ్రెస్ బిఆర్ఎస్ పాలనలో ఆత్మకూర్ పెద్దగా అభివృద్ధి చెందింది లేదు ,ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల పాలన వల్ల దినం దినం ఆత్మకూరు వెనుక పడడానికి ప్రదా నంగా ఈ పార్టీలే కారణం అని తెలిపారు. ఆత్మకూర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అమ్మాపురం అశ్విన్ కుమార్ మాట్లాడుతూ గతంలో బిజెపి పార్టీ కొద్దిలో చైర్మన్ స్థానాన్ని కోల్పోయామని ఈ సారి కచ్చితంగా మున్సిపల్ పై భారతీయ జనతా పార్టీ జెండా కచ్చితంగా పాతుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాన్సిల్ మెంబెర్ ఆంజనేయులు, కే ఆనంద్, బోరెల్లి రాము, ఆత్మకూర్ మాజీ మండల అధ్యక్షులు విషు? వర్ధన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు తమ్మలి విజయ్ వెంకటేష్, శివశంకర్, బీజేవైఎం అధ్యక్షులు గుండాల శ్యామ్, జనరల్ సెక్రటరీలు, సమ్మద్, పుల్లరి రమేష్, చంద్ర శేఖర్, సీనియర్ నాయకులు అనిల్ కుమార్ గౌడ్ కొండాపురం రాము మహేందర్ రెడ్డి వడ్డే నరసింహ, నరేందర్, బాలకృష?, లక్ష్మికాంత్, 12భూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జ్ లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమ నేతను విమర్శిస్తే సహించం

**- బీజేపీ పోరాటంతోనే ప్రాథమిక చికిత్స ప్రారంభం**
**- కాంగ్రెస్ ది చౌకబార్ రాజకీయం**
**- చెల్లని రూపాయి కనుకనే శివకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదు**
**- కాంగ్రెస్ పై బిజెపి నాయకుల మండిపాటు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఉద్యమాల నేత నాగు రావు నామాజీ ని విమర్శిస్తే సహించేది లేదని నారాయణపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, ప్రధాన కార్యదర్శి నక్క సత్య నారాయణ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బిజెవై ఎం పట్టణ అధ్యక్షుడు మణిశంకర్ హెచ్చరించారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతు సదరు కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులపై చౌకబారు నిందలు చేస్తే సహించం అన్నారు. డిడిసి మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి ఏ హెూదాలో ప్రభుత్వ అధికారిక కార్యక్ర మాలలో సమీక్ష నిర్వహిస్తారు అని ప్రశ్నిస్తే దానికి సమాధానం ఇవ్వకుండా కాలం చెల్లిన నాయకులు తమ్ముడిని మునిసిపల్ చైర్మన్ చేయాలనుకుంటున్నాడని అంటూ ప్రగల్బాలు పలకడం విచిత్రంగా ఉందన్నారు. ప్రోటోకాల్ తెలియని కాంగ్రెస్ నాయకులు బిజెపి గురించి మాట్లాడతారా? అంటూ మండిపడ్డారు.పూటకో పార్టీ గంటకో కండువా మార్చి విలువలకు తిలోదకాలు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ కే నోచుకోలేని మీ నాయకుడి నైతికత గురిం చి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లూ ఉందన్నారు.కానీ మా నాయ కుడు నాగురావు ఎన్ని ప్రలోభాలు చూపిన ఎన్ని ఆశలు చూపిన మొక్కవోని దిక్షతో ఒకే పార్టీలో ఉండి విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలవడం జరిగిందన్నారు. రిజర్వేషన్ ప్రక్రియనే పూర్తీ కాలేదని ఎలక్షన్ గెలవకుండా తమ్ము డిని ఛైర్మెన్ ఎట్లా చేస్తరు అన్నా కనీస జ్ఞానం కాంగ్రెస్ నాయకులకు లేకపోవడం విడ్డూరం అన్నారు. మీ లాగా బిజెపి కుటుంబ రాజకియ పార్టీ కాదని సొంత సామర్థ్యం ఉంటేనే నిలు స్తాడని అన్నారు.69 జిఓ కోసం అఖిల పక్షం ఉద్యమం చేస్తున్నప్పుడు 250కిలో మీటర్లు పాద యాత్ర చేస్తుంటే మీ నాయకుడు శివకుమార్ రెడ్డి ఎక్కడ ఉన్నాడు? ఏ పార్టీలో ఉన్నాడు ?నోరు ఎందుకు మెదప లేదు?నారాయణపేట జిల్లా ఉద్య మంలో మీ నాయకుడు ఎక్కడ ఉన్నాడు? అని నిలదీశారు.ఇప్పుడు జిల్లా ఆస్పత్రికి నిధులు కేంద్రప్రభుత్వం 66 కోట్ల రూపాయలు ఇచ్చిందనీ జి ఓ ఎం ఎస్ నెంబర్ 149/2020 ద్వారా నిధులు విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏమి ఇచ్చిందని ప్రశ్నించారు.కానీ మీమే ఆస్పత్రి నిర్మించామని సంకలు గుద్దుకోవడం విచిత్రం అన్నారు. రాత్రికి రాత్రే జిల్లా ఆసుపత్రి నీ మార్చింది మీరు కాదా దాంతో చికిత్స అందక 48 మంది సావులకు కారణం మీరు కాదా? అని అన్నారు. అందుకు కాంగ్రెస్ నాయ కులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కానీ బిజెపి పోరాటం చేయడంవల్ల, ఎన్నికల దృష్ట్యా మళ్ళీ ప్రాథమిక చికిత్స అదే పాత ఆసుప త్రిలో పెట్టడం అవకాశవాద రాజకీయం కాదా?అని ప్రశ్నించారు.కాంగ్రెస్ నాయకులు ఎన్ని నాటకాలు ఆడిన ఎన్ని జిమ్మిక్కులు చేసిన నారాయణపేట మున్సిపల్ చైర్మన్ సీటును బిజెపి దక్కించుకోవడం ఖాయమని అన్నారు. ఇప్పటికైనా చౌకబారు విమర్శలు మాని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## తాహాశీల్దార్‌ను సన్మానించిన మోదీ పూర్ సర్పంచ్



**కోయిలకొండ సూర్యా న్యూస్:** మండల తాహాశీల్దార్ రాజ గణేష్ ను మోదీపూర్ సర్పంచ్ ఎస్.రాజు నాయక్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ తాహాశీల్దారును వార్డు మెంబర్లు ,గ్రామస్తులతో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు నిరంతర అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా ఆదుకుంటానని ఆయన తెలియజేశారు.గ్రామ అభివ ృద్ధికి క ృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు క ృష?య్య, ఉప సర్పంచ్ రామక ృష?, గ్రామ పెద్ద బాలన్నగౌడ్, శేఖర్ గౌడ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ కమలా బాయ్ ధారాసింగ్



**సూర్య మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండలం బెక్కెం గత సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీగా.. చనిపోయిన కుటుంబానికి, ఆర్థికసహాయంగా 5000, రూపాయలు, ఇస్తానన్న మాట నిలబెట్టుకున్న బెక్కెం గ్రామసర్పంచ్ కమలబా యు ఆదేశానుసారం దారాసింగ్ పెద్ద బిల్కు గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన, నీరుకటి, నరసింహ. అదే గ్రామానికి చెందిన ముత్యాల, ఎల్లమ్మ, ఆర్థికసహాయాన్ని అందజేస్తూ ఎల్లవేళలా గ్రామ సర్పంచ్అందుబాటులో ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ధారాసింగ్, వెంకటరమణారెడ్డి. ఉపసర్పంచ్, శివ., దేవినేనివెంకటేష్, డీలర్ శశిధర్,5 వార్డు నెంబర్ గోవిందు 3 వార్డు నెంబర్ కోట్ల రాము, స్వామి. బత్తిని క ృషా?రెడ్డి, భాస్కర్ రెడ్డి, క ృషా?రెడ్డి, గోపాల్, లిఫ్ట్ రాజు, శ్రీరామ్, భాస్కర్ రెడ్డి ఇరిటం, బిచ్చన్న, శీను. బొక్కలయ్య. కొంటి హరికంత్, బోయ వెంకటస్వామి, మస్, శ్రీశైలం, గుండావినోద్, రాఘవేందర్. శివ,నవీన్ సింగ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు ఏ ఇబ్బందులు రాకుండా అండగా ఉంటా మాద్వార్ సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**మక్తల్ సూర్య న్యూస్ :** ప్రజలకు ఇబ్బందులు రాకుండగా అండగా ఉంటానని మాధ్వార్ సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిదిలోని మాధ్వార్ గ్రామంలో సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో తొమ్మిదో వార్డులో గత కొంతకాలంగా ఇళ్ల మధ్యలో ఉన్న డ్రైనేజ్ పక్కన తిరగడానికి ఇబ్బందిగా ఉన్న సందరరేగా సొంత ఖర్చులతో సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి డ్రైనేజీపై బండలు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాధ్వార్ గ్రామంలో ప్రజలకు ఏ ఇబ్బందులు రాకుండా అండగా ఉంటానని, ఏ వార్డులైనా సరే తిరగడానికి గల్లీలలో ఇబ్బందిగా ఉన్న వర్షాకాలం కూడా ఇబ్బంది కాకుండా ఇప్పటినుండే ప్రణాళికతో పనులు చేయాలని నిర?యిం చుకున్నాను అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాంఅని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ కథనుల శివాని, శ్రీనివాస్, మల్లేపల్లి డా" ఆశన్న,వార్డు సభ్యులు బాట నరసింహ,మల్లేష్, పుల్ల కోరి బుగ్గప్ప, జోగు వెంకటేష్, గుడిసె రాజు, బాట భీమప్ప పాల్గొన్నారు.

# అప్పీల్ స్వఛరేద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు 30 వేల రూపాయల వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన ప్రొఫెసర్ గోల్ల రమేష్





**పదర సూర్యన్యూస్.** పదర మండల పరిధిలోని ఉడిమిళ్ళ గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో శుక్రవారం నాడు అప్పీల్ స్వఛరేద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి గ్రామ సర్పంచ్ రామావత్ భాస్కర్, ఉపసర్పంచ్ లక్ష్మమ్మ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందరరేగా 30 వేల రూపాయల విలువ గల స్టెయిన్లెస్ స్టీల్ వాటర్ బాటిల్లను అప్పీల్ స్వఛరేద సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ గోల్ల రమేష్ పాఠశాల బాలికలకు అందచేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఉడిమిల్ల గ్రామానికే చెందిన డాక్టర్ వెంకటేష్ ఈ కార్యక్రమాన్ని అప్పీల్ స్వఛరేద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేపించారు. ఈ సందరరేగా ప్రొఫెసర్ గోల్ల రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని వెనుకబడిన ఆదివాసి చెంచులు. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అప్పీల్ స్వఛరేద సంస్థ ద్వారా తన వంతుగా విద్యాభివ ృద్ధి కోసం క ృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యం నెరవేరెంతవరకు పట్టుదలతో కృషి చేయాలని ఆయన సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన అవకాశాలతో ఉద్యోగాలు పొందిన వారందరూ తమ జీతంలో ఐదు శాతం సామాజిక కార్యక్రమాలకు ఖర్చు చేసినట్లయితే సమాజంలో ఎంతో మార్పు వస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా వాటర్ ప్లాంట్ రిపేర్, సైన్స్ ల్యాబ్, గ్రంథాల యం ఏర్పాటు కోసం తన వంతుగా కృషి చేస్తానని ప్రొఫెసర్ రమేష్ అన్నారు. ప్రొఫెసర్ వెంకటేష్ మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మలను చదివిస్తున్నారని ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రొఫెసర్ వెంకటేష్ సూచించారు. ఈ సందరరేగా సర్పంచ్ భాస్కర్ ను,ఉప సర్పంచ్ లక్ష్మమ్మను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గ్రామసర్పంచ్ భాస్కర్. ఉప సర్పంచ్ లక్ష్మమ్మ ప్రొఫెసర్ రమేష్ ను. ప్రొఫెసర్ వెంకటేష్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు. ప్రధానోపాధ్యాయులు శోభ కార్యక్రమం సమన్వయకర్త ఏ వెంకటేష్. డాక్టర్ కృష్ణయ్య. పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### - లింగాల సర్పంచ్ ఈశ్వరమ్మ వెంకటయ్య



**లింగాల,సూర్య న్యూస్:** మంచినీటి సమస్య తలెత్తకుండా శాశ్విత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య అన్నారు. శుక్రవారం లింగాల శివారు లోని స్మశాన వాటికలో నీకు ఎద్దడి కొరతను నివారిస్తూ నీటి పునరుద్ధరణ కోసం బోర్ వెల్ తో ప్రెస్సింగ్ చేయించారు. అదేవిధంగా బొడ్రాయి సమీపంలోని బోర్ లో బోర్ వెల్ ద్వారా ప్రెస్సింగ్ చేయించించి నీటి సమస్యకు పరిష్కారం చూపారు. శు క్రవారం గ్రామంలోని వివిధ వార్డులను సందర్శించి ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీటి సరఫరా గూర్చి కాలనీ వాసు లను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత నీటి వనరులు, ప్రత్యేక పైప్లైన్ ద్వారా నీటి సరఫరా విధానం గూర్చి పంచాయతీ నీటి విభాగం సిబ్బంది, వార్డు సభ్యుల ద్వారా వివరాలను సేకరించారు. ఇంటింటికి కుళాయి ద్వారా త్రాగు నీటిని అందించుటకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి చర్చించారు. మంచినీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నట్లు కాలనీ వాసులకు భరోసా కల్పించారు. అప్పటికప్పుడు 3 వార్డులో దగ్గరుండి పైపు లైన్ పనులను బాగుచేయించి మంచినీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ మంచినీటి సరఫరా పైప్ లైన్ లీకేజీల నివారణ, గ్రేట్ వాల్ ల సమస్య తలెత్తకుండ, తాగు నీరు కలుషితం కాకుండా చూస్తూ నీటి సారఫరాలో నిర్లక్ష్యం వహించకుండా భాద్యతాయుతంగా పని చేయాలని పంచాయతీ నీటి విభాగం సిబ్బందిని ఆదేశించారు. భవిష్యత్తులో మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా క ృషి చేస్తూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తున్నట్లు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అందులో భాగంగా గ్రామంలో ప్రజల సౌకర్యార్థం 2,3,4,9 వార్డులలో నాలుగు చోట్ల బోర్ వెల్ వేయించి నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టినట్టు%ఎ%తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాయకపు వీరాస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, వార్డు సభ్యులు నేనావత్ వెంకటేష్, గుత్తి వెంకటయ్య, నల్లగొండ ప్రణయ్, రమేష్, కాంగ్రెస్ బీసీ నాయకులు శ్రీశైలం, జెసిబి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ చెంచు పెంటలో వైద్య శిబిరం



**సూర్య న్యూస్ అమ్రాబాద్:** నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని మల్లాపూర్ చెంచు పెంటలో పీఎం జన్మన్ వైద్య బ ృందంచే శిబిరం ఏర్పాటు. సెలవులలో ఇంటికి వచ్చిన పిల్లలకీ, పెద్దలకీ అందరికి జ్వరానికి రక్త పరీక్షలు, బిపి, షుగర్ కి రాపిడ్ పరీక్షలు చెయ్యడం జరిగిందని పి.ఎం.జన్మన్ వైద్య అధికారి డాక్టర్ మోహన్ పాల్ నాయక్ తెలిపారు. చెంచు పెంటల్లోకి వెల్లడానికి రోడ్లు బాగాలేకపోయిన పిఎం జన్మన్ వైద్య బ ృందం అక్కడ శిబిరం నిర్వహించడం జరిగింది. శీతాకాల%శీ% అవ్వడంతో చాలా మంది జ్వరం, దగ్గు మరియు జలుబుతో బాధ పడుతున్న వాళ్ళు నీళు ్ళ వేడి చేసుకొని తాగాలని మరియు దోమల నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వైద్యులు ఇచ్చే మందులు సరైన సమయం లో వేసుకోవాలని కోరారు. గరిణీ (3) మరియు బాలింతలకు(1) రక్త పరీక్షలు (హిమోగ్లోబిన్, బిపి %డ% షుగర్) పరీక్షలు చేసి ఐరన్, కాల్షియం, మల్టీవిటమిన్ టాబ్లెట్లు అందజేసారు. గరిణీలు మంచి పోషకాహారం తీసుకోవాలని మరియు ఇచ్చిన టాబ్లెట్లు తప్పకుండా వాడాలని కోరారు. పెద్ద వాళ్లకి మరియు పిల్లలకి అలర్జీ, జ్వరానికి, బీపీ మరియు షుగర్ ఇలా మొత్తం 35 మందికీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేసారు. ఆరోగ్యం బాగాలేకపోయిన , ఎవరికైనా ఏమైన ఆరోగ్య సమస్యలు ఉన్న దగ్గరలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ (వట్వార్లపల్లి లేదా మన్ననూర్) లో చూపించుకోవాలని, ప్రతి 15-20 రోజులకు ఒకసారి నిర్వహించే ఈ వైద్య శిబిరాన్నీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాంప్ లో భాగంగా పిఎం జన్మన్ వైద్యాధికారి డా. మోహన్ పాల్ నాయక్, స్టాఫ్ నర్సు కావ్య , ల్యాబ్ టెక్నీషియన్ రాజు, హెల్త్ అసిస్టెంట్ - ఆంజనేయులు , అనంత స్వామి పాల్గొన్నారు.

# త్వరగా ప్లాట్లను లబ్ధిదారులకు అందించాలి

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్వాసితులు అయినటువంటి ఉదండాపూర్ మరియు వల్లూరు గ్రామ ప్రజలకు అందించేటటువంటి ప్లాట్లను ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది త్వరగా లబ్ధిదారులకు పాట్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని అక్కడ ఉన్న అధికారులకు ఆదేశించడం జరిగింది మరియు స్థానికులు సహకరించాలని కోరడం జరిగింది త్వరగా పాట్లని లబ్ధిదారులకు అందించాలని అధికారులని ఆదేశించడం జరిగింది.

## షూటింగ్‌బాల్‌లో గెలుపొంది మోడల్స్ అందుకున్న విద్యార్థులు



**మక్తల్ సూర్య న్యూస్ :** డిసెంబర్ 30 నుండి ఈ నెల ఒకటి వరకు వరంగల్ జిల్లా అన్నారం గ్రామంలో జరిగిన 44వ సీనియర్ మెన్,ఉమెన్ షూటింగ్ బాల్ పోటీలలో తెలంగాణలోని 33 జిల్లాల మహిళజట్లు పాల్గొనగా, నారాయణపేట జిల్లా మహిళల జట్టు, ఉమ్మడి జిల్లా షూటింగ్ బాల్ చైర్మన్ బి.గోపాలం ఆధ్వర్యంలో పాల్గొని, క్రీడా ప్రతిభను చాటి 12 జిల్లాల జట్లను ఓడించి, మూడవ స్థానం పొంది, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజ్, షూటింగ్ బాల్ అధ్యక్ష కార్యదర్శులు ఎం .శ్రీనివాసులు, సిహెచ్ ఐలయ్య ,ఉపాధ్యక్షుడు బి.గోపాలం చేతుల మీదుగా ట్రోఫీ, మెడల్స్, సర్టిఫికెట్స్ అందుకున్నట్లు జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన మహిళలు,రాష్ట్ర స్థాయి క్రీడల్లో ట్రోఫీ, మెడల్స్ సాధించిన బాలికలను, అందుకు శ్రమించిన పిఈటిలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, పీడీలు డాక్టర్ రజిని, లావణ్య అభినందించారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### - సర్పంచ్ ఎస్ .రాజ్ నాయక్



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న మోదీ పూర్ గ్రామంలో ఉన్న ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని సర్పంచ్ ఎస్. రాజ్ నాయక్ తెలిపారు. శుక్రవారం కోయిలకొండ మండల ఎస్సై తిరుపాజి నీ వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ, మహబూబ్నగర్ జిల్లాలోని మోదీ పూర్ గ్రామపంచాయతీని అభివృద్ధి చేయడానికి తమ అంత కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు క ృష?య్య, ఉప సర్పంచ్ రామక ృష?, గ్రామ పెద్ద బాలన్న గౌడ్, శేఖర్ గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి

### - అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష?



**లింగాల, సూర్య, న్యూస్ :** విద్యార్థులు చదువులు రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చునని అప్పాయి పల్లి సర్పంచ్ విజయక ృష? అన్నారు. శుక్రవారం అప్పాయి పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచ్ విజయక ృష?, ఉప సర్పంచ్ వెంకటయ్య, ఇందిరమ్మ,భోజయ్య, మాజీ ఎంపిటిసి గార్లపాటి కాశీనాథం సీనియర్ నాయకులు గంజి భాస్కర్లను లను ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా సర్పంచ్ విజయక ృష? మాట్లాడుతూ విద్యార్థులు చక్కని క్రమశిక్షణ అలవర్చుకొని ప్రభుత్వం విద్యాభివ ృద్ధికి కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీక ృష? సహకారంతో పాఠశాలలో మౌలిక సదుపాయల కల్పనకు క ృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు అరవిందు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

### - మామిళ్ళపల్లి సర్పంచ్ మోకురాల మోహన్ గౌడ్



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని మామిళ్లపల్లి గ్రామ అభివ ృద్ధికి ప్రజలంతా భాగస్వాములు కావాలని స్థానిక సర్పంచ్ మోకురాల మోహన్ గౌడ్ కోరారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఆయన గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై ప్రత్యేక ద ృష్టి సారించి పరిష్కార చర్యలను ప్రారంభించారు.గ్రామంలోని కాలనీల్లో విస్తరించిన కంపా చెట్ల తొలగింపు, మురుగు కాలువల శుభ్రత పనులకు శ్రీకారం చుట్టి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధి ప్రభుత్వంతో పాటు ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందని అన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లోనే వేయాలని ప్రజలను కోరారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉండవచ్చని సూచించారు. గ్రామంలో త్రాగునీటి కొరత తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో గ్రామంలోని అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని సర్పంచ్ మోహన్ గౌడ్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పానం సైదులు, శ్రీ లక్ష్మీ నరసింహ దేవస్థానం డైరెక్టర్ చలమల గణేష్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో తగ్గేది లేదు : సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి



**కోడేరు, సూర్య న్యూస్:** అభివ ృద్ధిలో వెనక్కు తగ్గేది లేదని సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు. గురుకుల పాఠశాలలో కొన్నాళ్లుగా చాలా సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి గురుకుల పాఠశాల అభివ ృద్ధికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలలో వ ృధా నీరు పోవడానికి ఎంతో కాలంగా ఇబ్బందికరంగా ఉండడంతో నేడు కట్టుదిట్టమైన పనులు నిర్వహిస్తూ విద్యార్థుల ఇబ్బందులు తొలగిస్తున్నామన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ హాలితో ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాల అదేవిధంగా మండల కేంద్రంలోని పాఠశాలల్లో ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల లో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు బాగుంటేనే విద్యార్థులు నాణ్యమైన విద్యను పొంది భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని దీంతో మండల కేంద్రానికి పేరు ప్రతిష్టలు వస్తాయని ఆయన అన్నారు. పాఠశాలల అభివ ృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామస్తులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా దూసుకు వెళ్తున్న సర్పంచ్ కమలా బాయ్



**సూర్య మేజర్‌న్యూస్:** చిన్నంబావిమండలం బెక్కెం గ్రామ సర్పంచ్ కమలా బాయ్ ఆదేశానుసారం. బెక్కెంపెద్దబిల్క్, గ్రామంలోని,నీటిసమస్యను. వాటర్ మాన్ కృష?య్య గ అడిగి తెలుసుకున్న ధార సింగ్, ఎలాంటి మరమ్మత్తులు చేపట్టాలి ఎక్కడ ఏ వాటర్ లైన్ ప్రాబ్లం ఉంది, అనినేరుగా వెళ్లి పరిశీలించి సమస్యను త్వరలోనే పునరుద్ధరించి. గ్రామంలోని ప్రజలకు ఎవరికీ నీటి,సమస్య,అనేదిఉండకుండా చూడాలని గ్రామ వాటర్ మ్యాన్,క ృష?య్య,ఆదేశించడం జరిగింది. అందుకు కావలసిన సామాగ్రిని ప్రణాళికలు త్వరలో నే సిద్ధం చేస్తు నీటి ప్రాబ్లం ఎవరికీ ఉండకుండా చూస్తామన్నారు, ఉపసర్పంచ్ శివ మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యం వల్లే. నీటి ఎద్దడి ఏర్పడింది త్వరలోనే ప్రజలకు, నీటి, వసతినిపూర్తిస్థాయిలో, అందిస్తామని.. గ్రామంలో ఇతర ఏ సమస్య అయినా తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, దారాసింగ్ ఉపసర్పంచ్ శివ, దేవినేని వెంకటేష్ . గ్రామ పెద్దలు . కాంతయ్య,లిఫ్ట్ రాజు, శశిధర్, శ్రీరామ్, భాస్కర్ రెడ్డి,5 వార్డు నెంబర్ గోవిందు ఇరిటం బిచ్చన్న క ృషా?రెడ్డి, కొత్త హరికాంత్, రాఘవేందర్, వెంకటస్వామి, శీను, 3వ వార్డుమెంబర్, కోట్లరాము, తత్రులు తత్రులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# చీకటిని తొలగించి వెలుగులు నింపుతున్న సర్పంచ్ లాలి బాలు నాయక్

### - మారేడు దీన్నే గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటుకు శ్రీకారం



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని మారేడు దీన్నే గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా సర్పంచ్ లేక గ్రామ అభివృద్ధి నిలిచిపోయి, గ్రామం చీకటిమయంగా మారింది. ఈ పరిస్థితిని గమనించిన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పాత్లవత్ లాలి బాలు నాయక్ అభివ ృద్ధి దిశగా తొలి అడుగు వేశారు. గ్రామంలో ఉన్న పాత వీధిలైట్లను పూర్తిగా విప్పించి, కొత్త వీధిలైట్ల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజలకు భద్రతతో పాటు సౌకర్యవంతమైన జీవనం కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తమటం వెంకటస్వామి గౌడ్, ఉపసర్పంచ్ గన్నోజు రామ్మోహన్, సందు జగన్, యాదవ సంఘం అధ్యక్షుడు శంకర్ యాదవ్, చిటమోని రాముడు, ఎం. జములయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని అభివ ృద్ధి పనులకు మద్దతు తెలిపారు.నూతన సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన తక్కువ సమయంలోనే గ్రామ అభివ ృద్ధిపై ప్రత్యేక ద ృష్టి సారించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు భద్రతపై ప్రయాణికులకు అవగాహన



**పాలమూరు సూర్య న్యూస్:** రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు రోడ్డు భద్రతపట్ల అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు లో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ వినియోగం, రోడ్డు భద్రతా నియమాలు పాటించి, ప్రమాదాలను నివారించేందుకు తోడ్పడాలని సూచించారు. జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల జరిగిన ప్రమాదాలను, నష్టాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్సై విజయభాస్కర్ ట్రాఫిక్ పోలీసులు , ప్రయాణికులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
3 జనవరి 2026

## పెద్దదిన్నీ స్వామి వారిని దర్శించుకున్న సంపత్ కుమార్



**ఇటిక్యాల సూర్య న్యూస్:** ఎర్రవల్లి,ఇటిక్యాల ప్రాంతాల్లో సంపత్ కుమార్ కి ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు నాయకులు. పెద్దదిన్నె గ్రామంలో వైకుంఠ ఏకాదశి నీ పురస్కరించుకుని జరుగుతున్న వేడుకలకు దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈరోజు ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామానికి విచ్చేసి శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని సంపత్ కుమార్ దర్శించుకోవడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కి దేవాలయ పురోహితులు పూర? కుంభం తో స్వాగతం పలుకగా దేవాలయ కమిటీ సభ్యులు పూలమాలలు శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం ఆ గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ అభ్యర్థులను సంపత్ కుమార్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ నీలి శ్రీనివాస్, అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,ఇటిక్యాల మండల స్థాయి నాయకులు మరియు పెద్దదిన్నె గ్రామ సర్పంచ్ సుజాత మద్దిలేటి ఉప సర్పంచ్ ,,మండల అద్యక్షులు రుక్మానంద రెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు జయచంద్ర రెడ్డి స్వాములు, సోమిరెడ్డి, నర్సిరెడ్డి శ్రీనాథ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థిని



**మక్తల్ సూర్య న్యూస్ :** నవంబర్ 28 నుండి 30 వరకు మైత్రి గ్రౌండ్స్ పటాన్ చెరువు, సంగారెడ్డి జిల్లా లో జరిగిన 44 వ, జూనియర్ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలలో మండల పరిదిలోని కర్ని ఉన్నత పాఠశాల విద్యార్థిని శశిరేఖ ,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు తరపున పాల్గొని, అసమాన క్రీడా ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక అయిందని పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య , పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి. రూప తెలిపారు. ఎంపికైన శశిరేఖ ఈనెల1 నుండి 5 వరకు బెంగళూరు గుంజూరులో జరుగు 44వ జాతీయ స్థాయి జూనియర్ ఖో –ఖో పోటీలలో పాల్గొంటుందని పిడి బి.రూప తెలిపారు.ఫిజికల్ డైరెక్టర్ ఖోఖో కోచ్ బి.రూప మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ప్రతినిత్యం ఖో ఖో క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తున్నట్లు, శశిరేఖ జాతీయస్థాయి ఖోఖో క్రీడల్లో పాల్గొనడం ఇది 4వ సారి అని ఆమె సంతోషాన్ని వ్యక్తపరిచారు.జాతీయస్థాయి ఖో ఖో క్రీడలకు ఎంపికైన శశిరేఖను ,అందుకు క ృషిచేసిన బి.రూపను పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య, ఉపాధ్యాయ బ ృందము ,విద్యార్థులు, గ్రామ సర్పంచ్, సభ్యులు, ప్రజలు అభినందించారు.

## పాత ఆస్పత్రి భవనంలో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట పాత జిల్లా ఆసుపత్రిలోని ఓ పి విభాగంలో అర్బన్ హెల్త్ సెంటర్‌ను శుక్రవారం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. జయచంద్ర మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్. సదాశివ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కే.హనుమంతు, డిస్ట్రిక్ట్ ఆర్టీఓ డైరెక్టర్ రాజేష్, కమిటీ సభ్యులు క ృషా? కొర్వర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ శరణప్ప తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి జయ చంద్ర మోహన్ మాట్లాడుతూ ఈ అర్బన్ హెల్త్ సెంటర్ ద్వారా ఇకముందు జిల్లా ఆసుపత్రిలోనే ప్రజలకు గర్భిణీ స్త్రీల సేవలు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు,బాలింత సేవలు, ఓపిఐపి సేవలు, ల్యాబ్ సేవలు,(134 రకాల టెస్ట్‌లు) ఎన్‌డిడి సేవలు, ఆయుష్‌విభాగానికి సంబంధించిన సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ సేవలు ప్రతిరోజూ ఉద యం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి మాట్లాడుతూ పట్టణం లోని ప్రజలు ఈ సేవలను పూర్తిగా వినియో గించుకోవాలని, అవసరమైతే మరిన్ని సేవలు అందించేం దుకు ప్రభుత్వం నిరంతరం క ృషి చేస్తుందని తెలిపారు.

## ఎస్సైనికలసిన నాయకులు



**ఇటిక్యాల సూర్య న్యూస్:** ఎర్రవల్లి మండలం కొందందాపురం ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన సబ్బిరెడ్డి తరుణ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిపుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేసిన ఎర్రవల్లి మండల్ బీజేపీ టీమ్ సభ్యులు. జిల్లా ఉప అధ్యక్షులు కేకేరెడ్డి మండల అధ్యక్షులు జగదీశ్ రెడ్డి మండల ఉప అధ్యక్షులు శివరాం రెడ్డి మండల కోశాధికారి రాముడు మండల్ కార్యదర్శి మాహేష్, ఆనందయ్యా పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు వేలాడంతో పొంచి ఉన్న ప్రమాదం




**సూర్య ఉండవెల్లి :** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి వేలాడే తీగలే నిదర్శనం అని స్థానికలు విమర్శిస్తున్నారు. అలంపూర్ చౌరస్తా లోని 44వ జాతీయ రహదారికి సమీపంలో విద్యుత్ తీగలు వేలాడుతూ దారికి అడ్డంగా నిలిచాయి. ప్రమాదమని తెలిసినా అధికారులు పట్టించుకోవడంలేదని రాకపోకలకు ప్రైవేట్ స్కూలు బస్సుల తో వేలాడే తీగలతో బైందోల్ల మధ్యన కాలం చెల్లిస్తున్నట్లు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఆరోపిస్తున్నారు. 20 సంవత్సరాల నుంచి వేలాడతీగల్లుతో ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందని భయంతో రాకపోకలు సాగిస్తున్నట్లు వారు తెలిపారు. సమీపన ఇండ్ల నిర్మాణాలు కూడా జరుగుతున్నట్లు ప్రమాదం జరగక ముందే విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు కోరుతున్నారు. తీగలను సరిచేస్తామని చెప్పడం తప్ప చేయడం లేదని స్కూల్ యాజమాన్యాలు వా పోతున్నారు. మెయిన్ లైన్ సమీపంలో ఉన్నదని దాన్నుంచి పెద్ద ప్రమాదం ఉందని ఇప్పటికైనా సంబంధి అధికారులు స్పందించి వేలాడుతున్న తీగలను తొలగించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. విద్యుత్తు ద్వార ప్రమాదాలు.2025 సంవత్సరంలో వర్షాల ప్రభావం వల్ల రైతులు విద్యుత్తు ప్రమాదం వల్ల మ ృత్యు చెందారు. భీమవరం గ్రామం రైతు తమ పంట చూడడానికి వెళ్ళగా భూమికి కరెంటు రావడంతో అక్కడక్కడే మ ృతి చెందాడు. ఇలా గ అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నట్లు పశువులు కూడా కరెంటు ప్రభావంతో చనిపోయాయి. పెద్ద దిక్కు కోల్పోయి ఆ కుటుంబాలు వీధిపాలై పోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ప్రతి సంవత్సరము విద్యుత్ ప్రమాదం జరుగుతున్న అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని వారి ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ప్రభుత్వం విద్యుత్ శాఖ అధికారులు కోల్పోయిన కుటుంబాలకు న్యాయ

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు : ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేటజిల్లా వ్యాప్తంగా 30పోలీస్ యాక్ట్ అమలులో ఉందని జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమా వేశాలు, బహిరంగ కార్యక్ర మాలు, సభలు జిల్లాలో నిషేధం అని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ ద ృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ జనవరి 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అను మతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహి రం గసభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండేవిధంగా కార్యక్రమాలునిర్వహించడా నికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులులేకుండా పై కార్యక్ర మాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపా రు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావే శాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవస రమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతా యని తెలి పారు. చట్ట పరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనాఉల్లంఘించి నట్లయితే 30 పో లీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబం ధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వ హించా లన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీఅనుమతులుతీసుకోవాలనిఎస్పి కోరారు.

## శ్రీ ఉమామహేశ్వరంలో నిర్వహించే సత్యాన్నదానానికి దాతల విరాళం




**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం రంగాపురం గ్రామం హైదరాబాద్ వాస్తవ్యులు పగిడిశిల గోత్రం శ్రీ మనోహర్ శాంతిమరియువారి కుటుంబం మాధుర్య, వారి కుటుంబ పెద్దలు లేట్ పూరి గిర్రప్ప బాల మనమ్మ వారి జ్ఞాపకార్థం నిత్య ఆలయ ప్రాంగణంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి తమ వంతుగా 25 వేల రూపాయలు విరాళమును అందజేసినారు.ఉమామహేశ్వర క్షేత్రంలో జరుగుతున్న అభివ ృద్ధి పనులు, భక్తులకు చేస్తున్న వసతులు, సౌకర్యాలు అలాగే భక్తులకు అందిస్తున్న ఉచిత దర్శనం, భోగ మహేశ్వరం నందు భక్తులకు ఏర్పాటుచేసిన వసతులు, పంచలింగాల దేవస్థానం పూర్తయి ప్రతిష్టల కు సిద్ధంగా ఉన్ననిర్మాణం పనులు గార్డెనింగ్ మరియు బాత్రూంటాయిలెట్స్ మరియు పలు అభివ ృద్ధి కార్యక్రమంలో చాలా బాగా ఉన్నాయని ఆలయం నందు ఏర్పాటుచేసిన నిఘానేత్రం సీసీ కెమెరాలు చాలా బాగా ఉన్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా వారు ఆలయం నందు గణపతి పూజ, ఉమాదేవి కుంకుమార్చన, ఉమామహేశ్వర స్వామి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని దేవస్థానం నుంచి స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించారు. పాలకమండలి చైర్మన్ బీరం మాధవ రెడ్డి, చేస్తున్నటువంటి క ృషిని కొనియాడారు.ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# అగ్రి స్టాక్ ద్వారా తెలంగాణ రైతుల సమగ్ర నమోదు

### - ఉప్పునుంతల మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అత్యాధునిక డిజిటల్ వ్యవస్థ అయిన అగ్రి స్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీని అమలు చేస్తోంది అని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్ తెలియజేశారు. ఈ పథకం ద్వారా రైతుల భూమి వివరాలు, పంటల సమాచారం, ప్రభుత్వ పథకాల లబ్ధి వివరాలను ఒకే డిజిటల్ వేదికపై నమోదు చేయనున్నారు.అగ్రి స్టాక్ రిజిస్ట్రేషన్ ద్వారా కేంద్ర%--%రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సులభంగా పొందే అవకాశం రైతులకు కలుగుతుంది. ముఖ్యంగా పీఎం–కిసాన్, పంట బీమా, వ్యవసాయ రుణాలు, సబ్సిడీలు వంటి ప్రయోజనాలు నేరుగా రైతులకు చేరనున్నాయి. భూమి వివరాల ఖచ్చితమైన నమోదు వల్ల మోసాలకు తావు లేకుండా పారదర్శకత పెరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ రిజిస్ట్రేషన్‌కు రైతు ఆధార్ కార్డు నంబర్, భూమి పాస్బుక్ వివరాలు, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఉండాలి. రైతులు తమ సమీప వ్యవసాయ విస్తరణాధికారి కార్యాలయాలను సంప్రదించి ఉచితంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మీసేవ కేంద్రాలలో కేవలం 15 రూపాయలు చెల్లించి నమోదు చేసుకోవచ్చని ఇప్పటికే కొన్నిచోట్ల ప్రారంభమైన ఈ ప్రక్రియకు రైతుల నుంచి మంచి స్పందన లభిస్తోందని, ప్రతి రైతు అగ్రి స్టాక్‌లో పేరు నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాల పూర్తి లబ్ధిని పొందాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# వెల్లటూర్ గ్రామ సర్పంచ్‌కు ఉపాధ్యాయుల సన్మానం



**సూర్య మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామ నూతన సర్పంచ్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బెక్కెం, సుజాతమ్మ%--%ప్రతాపరెడ్డి ని గ్రామంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం రోజు గ్రామ సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, భవిష్యత్ లక్ష్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, బాగా చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. చదువుపై పూర్తి శ్రద్ధ వహించాలని హితవు పలికారు.అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్, బాలింతలకు గుడ్లను పంపిణీ చేశారు. బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బెక్కెం సుజాతమ్మను ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందానికి సర్పంచ్ క ృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు పూర్తి క ృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ జన్మదిన వేడుకలు



నవాబుపేట్ సూర్య న్యూస్: మహబూబ్ నగర్ మాజీ ఎంపీ,బీఆర్ఎస్ సీనియర్ నేత మన్నె శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడెమోని నర్సింలు, మాజీజెడ్పిటిసి రవీందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్‌చేసి మాజీ ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు అనంతయ్య, శ్రీనయ్య, ప్రతాప్, గండు చెన్నయ్య, సర్పంచులు రాఘవేందర్, కమలమ్మ కుమార్, భీమయ్య, బాలరాజు, యాదగిరి, విశాల శివకుమార్, నాయకులు, మాజీ సర్పంచులు గోపాల్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, లోకిరేవుసత్యం, రాములు నాయక్, పల్లెగడ్డ సత్యం, యాదయ్య,రాజు నాయక్, తాహేర్, మెండే అంజయ్య, తిరుపతయ్య వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు. ఎస్సై తిరుపాజి





కోయిల్ కొండా సూర్య న్యూస్ : విద్యార్థినిలు బాగా చదువుకొని పరీక్షల్లో ఫలితాలు సాధించినప్పుడే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎస్ఐ తిరుపా జీ తెలిపారు . శుక్రవారం మండలంలో ఉన్న కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో చ దు వు తు న్న విద్యార్థినిలకు సైబర్ నేరాల గురించి పోలీస్ కళాబ ృందం సభ్యులచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, సమాజంలో బాల్య వివాహాలను అరికట్టే విధంగా ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని సూచించారు. అదేవిధంగా ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ చెప్పాలని అడిగితే చెప్పరాదని తెలియజేశారు. సైబర్ నేరాలకు ఓటిపి చెపితే మీ బ్యాంకులో ఉన్న బ్యాలెన్స్ ఖాళీ అవుతుందని తెలిపారు. అదేవిధంగా విద్యార్థినిలకు సమాజంలో జరిగే పలు అంశాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిహారిక, హెడ్ కానిస్టేబుల్ రవి, సుజాత, షీటీం సభ్యులు అనురాధ శేఖర్ నాయక్, పోలీసు కళా బ ృందం సభ్యులు డి.రాములు, బి.జగదీష్, బాలరాజు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీకి - డిపిఆర్ఓ కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన టిడబ్ల్యూజేఎఫ్ కమిటీ సభ్యులు





గద్వాల సూర్య న్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ను మరియు డిపిఆర్ఓ కార్యాలయంలో డిపిఆర్ఓ అరిఫుద్దీన్ కు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టి. డబ్ల్యూ.జే.ఎఫ్ నూతన కమిటీ అక్రిడేషన్ కమిటీ వారు మెంబర్ కాశపోగు జాన్, జిల్లా అధ్యక్షుడు %+% వెంకటేశ్వర్లు,కార్యదర్శి డి.వెంకటాన్న, ఉపాధ్యక్షులు ఎం.రాముడు, జాతీయ కౌన్సిల్ మెంబర్ రాఘవ గౌడ్, ఈ సి మెంబర్లు శివ,గోపాల్ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సులోచన



ఐజ సూర్య న్యూస్ : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అయిజ తహసీల్దార్ జ్యోతిని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సులోచన రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆమెను కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సులోచన రవీందర్ మాట్లాడుతూ కొత్త ఏడాదంతా మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మండలంలోని పలుఅంశాలపై వారు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గాదరి ఖాశమ్మ కుటుంబానికి సర్పంచ్ చింతకింది కృష్ణమ్మ విష్ణు ఆర్థిక సహాయం.



పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్: మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన గాదరి ఖాశమ్మ అనారోగ్య కారణాలతో ఇటీవల మ ృతి చెందగా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చింతకింది క ృష?మ్మ విష? మ ృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, తమ వంతుగా రూ. 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్ చింతకింది పర్వతాలు, దాసరి ఖాసీం, గుర్రాల కొండల్, ఎండి కరీం , గుర్రాల వెంకటేష్ , గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.కష్ట సమయంలో ప్రజలకు అండగా నిలుస్తూ సర్పంచ్ చింతకింది క ృష?మ్మ విష? గారి సేవాభావాన్ని గ్రామస్తులు అభినందించారు.

## యాదవ సభ రాష్ట్ర ఉపాధ్యక్షుడి పదవి విరమణ సభలో పాల్గొన్న కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



నారాయణపేట టౌన్ సూర్యన్యూస్: అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గెజిటెడ్ హెడ్మాస్టర్ శడి వెంకట నరసయ్య యాదవ్ యొక్క గద్వాల్ పట్టణంలో పదవి విరమణ సభలో అఖిల భారత యాదవ్ సభ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ పాల్గొని శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాంట్రాక్టర్ బాలప్పఅశోక్బాబు యాదవ్ ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్ కోశాధికారి టీ గోపాల్ యాదవ్ %డ% పట్టణ అధ్యక్షుడు చిన్నయ్య యాదవ్ ఉన్నారు

## నామాజీని సన్మానించి విరక్త మఠం స్వామి



నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ : నారాయణపేట సరిహద్దులోని గుర్మిట్కల్ విరక్తమఠం స్వామి మ ృగేశ్వర స్వామి శుక్రవారం బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నానాజీని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతూ హైందవ ధర్మం సనాతన ధర్మం రక్షణ కోసం విరక్త మఠం స్వామి చేస్తున్న క ృషిని కొనియాడారు.స్వామీజీ మాట్లాడుతూ మఠంలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని నామాజీ పాల్గొనడమే కాకుండా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మఠం నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందును తప్పనిసరిగా వేయించుకొండి



కల్వకుర్తి సూర్య న్యూస్ : గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు తప్పనిసరిగా వేయించుకోవాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు, తాండ్ర సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో పశు వైద్య, సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి పాల్గొని జీవాలకు నట్టల నివారణ మందులు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తుందని గొర్ల మేకల కాపరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి జీవానికి నట్టల నివారణ మందులు వేయాలని సూచించారు. 2500 పైగా జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జి పశు వైద్యాధికారి నాగరాజు, వార్డు సభ్యులు రామస్వామి, హరీష్, సిబ్బంది జెవిఓ రాజు, ఆంజనేయులు, జంగయ్య, బాలరాజు, రైతులు తదితరులు ఉన్నారు.

## ఫామ్‌ఆయిల్ తోట సందర్శించి అగ్రికల్చర్ ఆఫీసర్



మాగనూర్ సూర్య న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కొల్పూర్ మహదేవ్ తన పొలంలో ఫామ్ ఆయిల్ తోట పెట్టడంతో శుక్రవారం అగ్రికల్చర్ ఆఫీసర్లు తోటను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సాగు పద్ధతులు ఎరువులు %డ% పోషకాలు అవసరమైన ఎరువుల వాడకం, పోషక లోపాలను గుర్తించడం, సరైన నాటే విధానం, కలుపు నివారణ, పంట కోత అదేవిధంగా సరైన నీటి పారుదల, తడి పెట్టే పద్ధతులను పరిశీలించి అవగాహన కల్పించారు. పంట దిగుబడి %డ% లాభాలు పొందేలా సలహాలు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, ఏఈఓ పవన్,ఆంజనేయులు, రామక ృష?, వినోద్ , ఆనంద్ గౌడ్ , మాల్లరెడ్డి, రైతులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన మైసమ్మ బ్రహ్మోత్సవాలు



నవాబుపేట్ సూర్యన్యూస్: మండలపరిధిలోని ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన శ్రీశ్రీశ్రీ పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు(జాతర)శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా కాకర్లపహాడ్ గ్రామం నుండి మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా,సాంస్క ృతిక కార్యక్రమాలతో మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,గ్రామ సర్పంచ్ బాలయ్య,ఈవో నర్సింలు అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ, గణపతి పూజ, కలశస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబేద్కర్, ఉపాధ్యాయులు విజయ్ కుమార్ గౌడ్, మైనుద్దీన్, బక్క బాలయ్య, పాశం గోపాల్, క ృష?య్య, ఉషన్న, మాధవులు, నరేందర్, గణేష్, వెంకటయ్య, లోకేష్, అమరేందర్, నిర్మల, అంబుజ, అధిక సంఖ్యలో మహిళలు, విద్యార్థులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీల ఎస్సై వెంకటేశ్వర్లు



నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. బస్టాండ్, ప్రధాన చౌరస్తాలలో, బ్యాంకు ల వద్ద నారాయణపేట పోలీసులు నరసింహ అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు : ఏవో నర్మదా



తెలకపల్లి సూర్య న్యూస్ : తెలకపల్లిమండలంలో యూరియా రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం మండల వ్యవసాయ అధికారి నర్మద అన్నారు, ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలు, ఆగ్రో రైతు సేవ కేంద్రాలు, హాకా కేంద్రాల్లో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు, ప్రస్తుతం అందుబాటులో 108 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉన్నట్టు చెప్పారు, తెలకపల్లి పెద్దూరు కేంద్రాల్లో యూరియాను రైతులు తీసుకోవాల్సిందిగా ఏవో నర్మద సూచించారు.

సూర్య
www.suryaa.com
శనివారం
3 జనవరి 2026

## విహార యాత్రతో విజ్ఞానం



**కృష సూర్యన్యూస్:** విద్యా విహారయాత్రలో భాగంగా వండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విహార యాత్రకు ప్రధానోపాధ్యాయులు ధీ శేఖర్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఆనంతరం చారిత్రక కట్టడాలైనా హలీబీడు,బేలూర్, శ్రీరంగ పట్టణం తదితర ప్రదేశాలను శుక్రవారం సందర్శించారు. ఈ విద్యాయాత్రతో విద్యార్థులకు వినోదంతో పాటు పుస్తకాల్లో పొందుపరిచిన చారిత్రక కట్టడాలైన ప్రదేశాలను సుందరంగా తీర్చిదిద్దిన పెద్ద శిల్పాలు సందర్శించడం ద్వారా విజ్ఞానాన్ని పొందడం జరిగిందన్నారు.ఇలాంటి అనుభూతి కలగడం ద్వారా విద్యార్థులు ఆనందంతో పాటు సంతోషాన్ని వ్యక్తం చేశారు, సందర్శించిన ప్రదేశాల్లో గైడ్ ద్వారా కట్టడాలపై ప్రాధాన్యతను తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులు శేఖర్ మాట్లాడుతూ యాత్రను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి ప్రదేశాలు చూపించడం ద్వారా ప్రత్యక్ష అనుభూతుని పొందడమే కాక విజ్ఞానాన్ని పొందుతారని గుర్తు చేశారు. ఈ విద్యావిహారయాత్రలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యన్మనగండ్లలో ప్రారంభమైన సంత



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండలంలోని యన్మనగండ్లలో వారాంతపు సంతను గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ సంతలో కూరగాయలు, పండ్లు, నిత్యవసర సరుకులు, తినుబండారాలను తీసుకువచ్చి వ్యాపారస్తులు విక్రయించే విధంగా వసతులు కల్పిస్తామని, దీని ద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయంతో పాటు,గ్రామంలోని ప్రజలకు తమకు అవసరమైన కూరగాయలు ఇతర వస్తువులు లభిస్తాయని, అదేవిధంగా కూరగాయల ఉత్పత్తిదారులు,తమ వస్తువులను అమ్ముకోవడానికి సంత ఉపయోగపడుతుందని, మండల వ్యాప్తంగా ఉన్న వ్యాపారస్తులు ఈ సంతను ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హన్మంతు నాయక్,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సుష్మ భారతి, జనార్దన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో సరిపడా యూరియా -మండల వ్యవసాయ అధికారి ఏ డాకేశ్వర్ గౌడ్



**సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి యాసంగిలో యూరియా రైతులకు సరిపడ్డ విధంగా అందుబాటులో కలదు రైతులు ఎలాంటి ఇబ్బంది పడవద్దు అని మండల వ్యవసాయ అధికారి డాకేష్ గౌడ్ అన్నారు ఆయన శుక్రవారం నాడు చిన్నంబావి లోని ఫర్టిలైజర్ షాప్ లో ఫర్టిలైజర్ యూరియను తనిఖీ చేశారు. గోదాముల్లో సరిపడ్డ యూరియా ఫర్టిలైజర్ ఎంత వరకు ఉన్నదని అని ఆరా తీశారు. యాసంగి పంటలకు సరిపడా యూరియా అందుబాటులో కలదు రైతులు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా మీ యొక్క పట్టాదారు పాసు బుక్కు. ఆధార్ కార్డు తీసుకెళ్లి యూరియా బస్తాలు తీసుకోగలరు.యూరియా సరఫరా అనేది నిరంతరం ప్రక్రియ యాసంగిలో సాగు చేస్తే పంటల విస్తీర?న్ని బట్టి మండలానికి 1850 మెట్రిక్ టన్నులు ఇవ్వడం జరిగింది. కనుక రైతులు సింగిల్ విండో సొసైటీలను ఆగ్రో సెంటర్స్ మరియు ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపుల్లో నుండి తీసుకోనగలరు. ఫర్టిలైజర్ డీలర్లు క ృతుమ కొరత స ృష్టిస్తే ఎఫ్‌సీఓ ఆర్డర్స్ ప్రకారం చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడుతావని హెచ్చరించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి



**గద్వాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి యం. సంతోష్ కి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె సంధ్యా కిరణమై పూల బొకేతో. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ ఎస్సీ సర్టిఫికెట్లపై చర్యలు తీసుకోవాలి.

**- పెద్దకొత్తపల్లి తాసిల్దార్‌కు మరికల్లు మాజీ ఉపసర్పంచి బొల్లె జగన్ వినతి.**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని మరికల్లు గ్రామంలో షెడ్యూల్డ్ కులానికి చెందిన హిందూ మాదిగ వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు స్వఛ్ఛందంగా అనేక సంవత్సరాల క్రితమే క్రైస్తవ మతం స్వీకరించినప్పటికీ, నేటికీ అక్రమంగా ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను ఉపయోగిస్తూ విద్య, ఉపాధి, ప్రభుత్వ పథకాలు మరియు రిజర్వేషన్ ప్రయోజనాలు పొందుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ విషయమై మరికల్లు గ్రామ మాజీ ఉపసర్పంచి బొల్లె జగన్ పెద్దకొత్తపల్లి తాసిల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం, ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్రైస్తవ మతం స్వీకరించిన వ్యక్తులు ఎస్సీ సర్టిఫికెట్ పొందడానికి అర్హులు కాదని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో కొందరు వ్యక్తులు ఇప్పటికీ ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను ఉపయోగించడంతో నిజమైన అర్హులైన ఎస్సీ కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమంగా వినియోగిస్తున్న ఎస్సీ సర్టిఫికెట్లను రద్దు చేయడంతో పాటు, వాటి ఆధారంగా పొందిన ప్రభుత్వ ప్రయోజనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారగా, న్యాయం కోసం అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# యాసంగి సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు.

**- యూరియా పుష్కలంగా ఉంది అగ్రికల్చర్ ఆఫీసర్ శిరీష.**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** యాసంగి సాగు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో పెద్దకొత్తపల్లి మండల రైతాంగం ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అగ్రికల్చర్ ఆఫీసర్ శిరీష ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మండల కేంద్రంలో రైతులకు అవసరమైన యూరియా పూర్తిగా అందుబాటులో ఉందని, సరఫరాలో ఎలాంటి లోటు లేదని ఆమె తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని సహకార సంఘాల్లో ప్రస్తుతం మొత్తం 1770 యూరియా బస్తాలు నిల్వలుగా ఉన్నాయి. ఇందులో %ూాజూ% పెద్దకొత్తపల్లి వద్ద 900 బస్తాలు, %ూాజూ% కొత్తపేట వద్ద 600 బస్తాలు, %ూా=ాఖ--%3 పెద్దకొత్తపల్లి వద్ద 270 బస్తాలు అందుబాటులో ఉన్నాయని ఏవో శిరీష వివరించారు.ఇవే కాకుండా మండలంలోని ప్రైవేట్ ఎరువుల డీలర్ల వద్ద కూడా సుమారు 87 టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయి. కావున రైతులు పుకార్లను నమ్మి అవసరానికి మించి యూరియా కొనుగోలు చేసి నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేదు. అవసరాన్ని బట్టి క్రమంగా సరఫరా కొనసాగుతుంది అని ఆమె భరోసా ఇచ్చారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాల దృష్ట్యా యాసంగి సాగుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసింది. రైతులు సమీపంలోని సహకార సంఘాలు లేదా అధికారిక డీలర్లను మాత్రమే సంప్రదించి యూరియాను పొందాలి అని అగ్రికల్చర్ ఆఫీసర్ శిరీష సూచించారు.

## ప్రమాద వశాత్తు కాలిన ఇల్లు - బాధితులకు న్యాయం చేయాలంటూ గ్రామస్తుల విన్నపం



**కోస్గి సూర్య న్యూస్:** కోస్గి మున్సిపల్ పరిధిలోని సంపల్లి లో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు ఇంటికి నిప్పు అంటుకుని తీవ్ర నష్టం వాటిల్లింది.గ్రామానికి చెందిన కథల మొగులయ్య సత్యమ్మ దంపతులకు చెందిన ఇంట్లో నుండి ఒక్కసారిగా మంటలు రావడంతో ఇల్లు పూర్తిగా మంటలకు ఆహుతి అయింది.ప్రతిరోజు దంపతులిద్దరూ కూలి పనులకు వెళ్లిన సమయంలో ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న 2లక్షల నగదు, నిత్యవసర సరుకులు, బట్టలు మంటల్లో కాలి బుడిదైందని మొగులయ్య వాపోతున్నారు.ప్రమాదం సమయంలో గ్రామస్తులు కొంత మేరకు మంటలను అదుపు చేసిన కొడంగల్ ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వడంతో వెంటనే సంపల్లికి చేరుకున్న ఫైర్ ఇంజన్ మంటలను పూర్తిగా అదుపు చేసింది.ఇంట్లో సిలిండర్ ఉన్న ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదని,లేకుంటే తీవ్ర నష్టం వాటిల్లేదని గ్రామస్తులు తెలిపారు. ప్రమాద సమయంలో స్పందించిన కోస్గి ఎసై ను గ్రామస్తులు అభినందించారు. ప్రమాదంలో నష్టం జరగడంతో బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న గొర్రెలు, మేకలలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఉప్పునుంతల గ్రామంలో విస్తృతంగా నిర్వహించారు. ఈ సందరరేగా గ్రామంలోని గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు తాగించారు. అధికారుల వివరాల ప్రకారం, ఉప్పునుంతల గ్రామంలో ఒక్కరోజులోనే మొత్తం 4,358 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు తాగించారు. కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో కలిపి మొత్తం 36,335 జీవాలకు నట్టల నివారణ మందులు అందించినట్లు వెల్లడించారు. ఈ పథకం అమలుతో జీవాల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, గొర్రెలు, మేకల పెంపకదారులు మరియు రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని అధికారులు తెలిపారు. జీవల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.ఈ సందరరేగా ఇటీవల ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప్పునుంతల సర్పంచ్ చింతగాళ్ల శ్రీను, ఉప సర్పంచ్ శైలజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మడ్డి తిరుపతయ్య గౌడ్, పశువైద్యాధికారి డాక్టర్ జి. ప్రవీణ్ కుమార్, జెవిఓ శ్రీను, ఓఎస్ మిరాజ్, హబీబ్, గోపాలమిత్రులు తిరుపతయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జీనుగురాల విద్యార్థులకు ప్లేట్ల పంపిణి



**దేవరకద్ర సూర్య న్యూస్ :** భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో దేవరకద్ర మండలం జీనుగురాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందరరేగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వేంకటేశ్వరాచారి మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో తమ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లను ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర గౌరవ సలహాదారులు జి.పాండురంగం మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు తమ సంస్థ పక్షాన ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంకంటాక్స్ కన్సల్‌టెంట్ శ్రీహరి ఆర్థిక సహకారంతో ఈ ప్లేట్లను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షులు భూషణ్ పాండే, ప్రధాన కార్యదర్శి రమేశ్ చందర్, కార్యదర్శి చంద్రుడు, గ్రామ పెద్దలు కుమ్మరి సాయిలు, నరహరి, గ్రామ కార్యదర్శి పరుశురాములు, డోకూరు గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు, దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు అంజల్ రెడ్డి, పాఠశాల ఎ.ఎ.పి.సి. ఛైర్మన్ సునీత, పాఠశాల ఉపాధ్యాయులు వేంకటేశ్వరమ్మ, అశోక్ కుమార్, బాదేపల్లి విజయలక్ష్మి, నాగరాజు, భీంపల్లి శ్రీకాంత్, విద్యాధర్ రెడ్డి, టి.విజయలక్ష్మి, శోభిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**నవాబుపేట్ సూర్య న్యూస్:** విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇప్పటూరులో చోటు చేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇప్పటూరు గ్రామానికి చెందిన బెస్త యాదయ్య(55)అనే వ్యక్తి ఇప్పటూరు శివారిలో గల పోలేపల్లి సోలార్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో సెక్యూరిటీగార్డ్‌గా విధులు నిర్వహిస్తున్నారు.కాగా ఈనెల 1వ,తేదీన కంపెనీలో విధులు నిర్వహిస్తుండగా రాత్రి 8:30నిమిషాలకు కంపెనీలోని బోరు మోటర్ దగ్గర విద్యుత్ షాక్ గురై అపస్మారస్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా,అక్కడి వైద్యులు యాదయ్యను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలపడం జరిగిందని. యాదయ్య కుమారుడు హరిక ృష? శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## నూతన పాలకులవర్గంతో గ్రామసభ



**మహమ్మదాబాద్ సూర్యన్యూస్:** గ్రామానికి అభివృద్ధి పనులు పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని, సర్పంచ్ టీ మాణిక్యమ్మ అన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకుల వర్గంతో గ్రామ సభ ఏర్పాటు చేశారు.ఈ సందరరేగా, గాధిర్యాల్ సర్పంచ్ టీ మాణిక్యమ్మ,మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివ ృద్ధి చేసేందుకు గ్రామస్తులు కొత్తగా గెలుపొందిన వార్డ్ మెంబర్స్ నాయకులు సహకరించాలని, అన్నారు.గ్రామంలో అందరం కలిసి పని చేస్తే గ్రామ అభివ ృద్ధి మరింత ముందుకు సాగుతుందని తెలిపారు. గ్రామంలో ఉన్న సిసిరోడ్లు,డ్రైనేజ్ మోరీలు,ఇంకుడు గుంతలు, బాత్రూంల సమస్యల గురించి తెలుపుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంద్ర మ్మ ఇండ్లు పేదవారికి అందించేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మణికమ్మ, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ ఈ హనుమంత్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్. చంద్రయ్య. చౌదరి నారాయణ ,వార్డు మెంబర్లు ఇందిరమ్మ కమిటీ, ఆశ వర్కర్లు,పంచాయతీ సెక్రెటరీ హాజీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పై ఇరువర్గాల గొడవ, కేసు నమోదు

**రేవల్లి సూర్య న్యూస్ :** కొత్త బండరావిపాకుల గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు విషయంపై గ్రామంలోని రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.రెండు వర్గాల మధ్య విగ్రహ ఏర్పాటుకు సంబంధించి చర్చ జరుగుతుండగా అందులో మిద్దె నరసింహ, మిద్దె రాములు, మిద్దె శ్రీరాముడు ఒక వర్గం. తల్లారి బాలరాజు, యాదగిరి, నరేష్, బాబులు మరో వర్గంగా విడిపోయి వాగ్వాదానికి దిగారు. ఈ గొడవ ముదిరి మీరు వర్గాల పరస్పరం ఒకరిపై ఒకరు భౌతికదాడులు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రజిత ఘటన స్థలాన్ని పరిశీలించి, బాధితుల ఫిర్యాదు మేరకు ఇరువర్గాలకు చెందిన ఏడుగురుపై కేసు నమోదు చేశారు.గ్రామంలో శాంతి భద్రతలకు విఘతం కలగకుండా పోలీసులు చర్య లు తీసుకుంటున్నారు.

## మూసివేత పై ఉన్న శ్రద్ధ బడుల బలోపేతంపై లేదు - డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం

**పాలమూరు సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ బడుల మూసివేత పై ఉన్నంత శ్రద్ధ మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేద్దామన్న ఆలోచన చేయటం లేదని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. విద్యార్థుల సంఖ్య ,ఉపాధ్యాయుల నియామకాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన మీద రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని తెలిపారు. గత పాలకులు విద్యారంగానికి బడ్జెట్ను క్రమంగా 12.5 నుండి 6.57శాతం తగ్గించి, నియామకాలు చేపట్టకుండా విద్యా రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టి నెత్తి వేశారని తెలిపారు. నేటి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రభుత్వ పాఠశాలలను కాపాడి పేదలందరికీ ఉచిత ప్రామాణిక గుణాత్మక విద్యనందిస్తామని ప్రకటించుకుని నిర్లక్ష్యం చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి కారణాలను శాస్త్రీయంగా అధ్యయనం చేయాలని, పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలలను నియంత్రించాలని, రాష్ట్రంలోని 4500 ఏకోపాధ్యాయ పాఠశాలలను బహుళ ఉపాధ్యాయ పాఠశాలలుగా మార్చాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.విద్యకు 20శాతం బడ్జెట్ కేటాయించి ప్రతి ఏటా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని ,పాఠశాలల్లో డిజిటల్ పని విధానాన్ని, శిక్షణలు తగ్గించి ,బోధనేతర విధులను ఉపాధ్యాయులకు కేటాయించకుండా పూర్తిస్థాయిలో బోధనకు అంకితం చేయాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

# మహబూబ్ నగర్ జిల్లా ట్రస్మా సర్వ సభ్య సమావేశం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి
- ట్రస్మా మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా ఆయుబ్ ఖాన్, జడ్చర్ల పట్టణ ట్రస్మా అధ్యక్షులుగా నరేష్ ఏకగ్రీవ ఎన్నిక
- మహబూబ్నగర్ జిల్లా ట్రస్మా మీడియా సెల్ కన్వీనర్ గా కృష?మోహన్ ఏకగ్రీవ ఎన్నిక
- హాజరైన వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు



**మహబూబ్నగర్ ప్రతినిధి:** మహబూబ్ నగర్ జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగినది. గత సంవత్సర కాలం పాటుగా ఎన్నో ఆటుపోట్లు మధ్య ఖాళీగా ఉన్న జిల్లా ట్రస్మా ప్రెసిడెంట్ జడ్చర్ల పట్టణ కేంద్రానికి వరించింది. ఈ సందరరేగా పట్టణ కేంద్రంలోని న్యూ సన్ రైస్ హైస్కూల్ లో చేపట్టిన సర్వసభ్య సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా ట్రస్మా అధ్యక్షులుగా ఆయుబ్ ఖాన్ ,జడ్చర్ల పట్టణ కేంద్ర ట్రస్మా అధ్యక్షులుగా నరేష్, మహబూబ్నగర్ జిల్లా ట్రస్మా మీడియా సెల్ కన్వీనర్ గా క ృష?మోహన్ ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సర్వసభ్య సమావేశం ట్రస్మా అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు .ఈ సమావేశాన్ని ఉద్దేశించి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరంలో అన్ని ప్రైవేట్ పాఠశాలలను బలోపితం చేయాలని, ప్రైవేట్ పాఠశాలల పరంగా ఏమైనా సమస్యలు ఉన్నప్పటికీ దాన్ని అందరు కూడా ఐకమత్యంగా ఉండి , తమ సమస్యలను పరిష్కరిస్తామని వారు తెలిపారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో అన్ని జిల్లాలలో కూడా శివరాత్రి యాదగిరి ట్రస్మా ఆధ్వర్యంలో త్వరలో ఒక బహిరంగ సభ కార్యక్రమం ,ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని ,అదేవిధంగా ప్రతి కరస్పాండెంట్ తాము విధిగా స్వఛ్ఛరేదంగా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని, తమకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉన్నచో తమ ద ృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ లకు ఏమైనా సమస్యలు ఉన్నవారు పరిష్కరించుకోవాలంటే ఒక సంఘం అనేది ఉండాలి సంఘం అనేది మనదై ఉండాలి అని,మనం ఆ సమస్యను పరిష్కరించుకునే విధంగా సిద్ధంగా ఉండాలి అని వారు తెలిపారు. ఈ సందరరేగా నూతనంగా ఎన్నికైన మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ఆయుబ్ మరియు జడ్చర్ల పట్టణ అధ్యక్షులు నరేశ్ లకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జే నాగరాజు మేడ్చల్ డిస్ట్రిక్ట్ ట్రస్మా ప్రెసిడెంట్, కె పరుశురాం గౌడ్ మేడ్చల్ డిస్ట్రిక్ట్ ట్రస్మా ట్రెజరర్ ,డానియల్ రాజ్ ట్రస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ,డాక్టర్ బోసాని బాలరాజు ట్రస్మా స్టేట్ మీడియా సెల్ కన్వీనర్ , రాష్ట్ర ట్రస్మా వైస్ ప్రెసిడెంట్ మేఘారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా ట్రస్మా గౌరవాధ్యక్షులు వేణుగోపాల్ , జడ్చర్ల పట్టణ కేంద్రం ట్రస్మా అధ్యక్షులు నరేష్, మహబూబ్నగర్ జిల్లా ట్రస్మా మీడియా సెల్ కన్వీనర్ క ృష?మోహన్ వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు భరోసా 102 అమ్మఒడి వాహనాలు

### - పైసా ఖర్చు లేకుండా రవాణా సౌకర్యం కల్పిస్తున్నాం జిల్లా సూపర్వైజర్ -రాఘవేంద్ర



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్** నారాయణపేటజిల్లాగర్భిణులు, బాలింతల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకొచ్చిన 102అమ్మఒడి పథకం ప్రజల మన్ననలు పొందుతుందాని సూపర్ వైజర్ అన్నారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ దవాఖానలకు వెళ్లే గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడొద్దనే సదుద్దేశంతో రాష్ట్ర సర్కార్ ఈ పథకం కింద 102 వాహనాలను అందుబాటులోకి తెచ్చింది అవసరమైనవారు 102కు కాల్ చేస్తే వీలైనంత తొందరలో అక్కడికి చేరుకొని,దవాఖానలకు చేరవేస్తున్నాయరు అంతేకాకుండా వైద్య పరీక్షలు, లేదా ప్రసవం అనంతరం మళ్లీ ఇంటి వద్దకు ఉచితంగా చేస్తున్నాయి మరియు చిన్న పిల్లలకు వ్యాక్సిన్ కోసం కూడా దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఉచితంగా తరలిస్తున్నారన్నారు మారుమూల గ్రామాలకు సైతం 102 అమ్మఒడి వాహనాలు సేవలందిస్తున్నాయి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మొత్తం 50, అమ్మ ఒడి 102వాహనాలు ఉన్నాయి ఇప్పటివరకు గత సంవత్సరం ఏప్రిల్ నుండి ఈ సంవత్సరం నవంబర్ వరకు జిల్లావ్యాప్తంగా 3,12,207 మంది మహిళలు వీటి సేవలను సద్వినియోగం చేసుకున్నారుమొత్తం 1,05732 ట్రిప్పులు తిరిగాయి 102అమ్మఒడి సేవలపై జిల్లా ప్రజలుప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారుఈ వాహనాలతో గర్భిణులు, బాలింతలకు వ్యయప్రయాసలు తప్పడంతోపాటు సురక్షితమైన ప్రయాణం లభిస్తున్నదని, ఆశా కార్యకర్తలు మరియు వైద్యశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి-వీసీ జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** శుక్రవారం పాలమూరు విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా "ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "సివిల్ సర్వీసెస్ పరీక్షలు మరియు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ పరీక్షలు - సన్నద్ధత" అంశంపై జాతీయ అధ్యక్షులు గౌడ కిరణ్ కుమార్ అధ్యక్షతన ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు. ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,సావిత్రిబాయి పూలే 1831 మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నైగావ్ గ్రామంలో జన్మించి పది సంవత్సరాల వయసులో మహాత్మ జ్యోతిరావు పూలే ని వివాహం చేసుకొని అణగారిన విద్యార్థుల కోసం పాఠశాలలు నిర్మించారని అన్నారు. సావిత్రిబాయి పూలే కార్మికులు రైతుల కోసం రాత్రి పాఠశాలలు ఏర్పాటు చేసి ముఖ్యంగా మహిళలకు విద్య నేర్పినారని పేర్కొన్నారు. నేటితరం విద్యార్థులు సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో స్థిరపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.రవి కాంత్, యూనివర్సిటీ పీజీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం క ృష?య్య, డాక్టర్ రవీందర్ గౌడ్, డాక్టర్ ఎం. గాలేన్న, డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్, బి ఆర్ ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు గడ్డం భరత్ బాబు,యూనివర్సిటీ నాయకులు ఆంజనేయులు, పరుశరాముడు, రామక ృష?,రాజేష్,శ్రీకాంత్, శేఖర్,ముకేష్, వర్ధన్,ప్రణీత్,అనూష,వసంత, రత్న కుమారి,వాహిని,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం ప్రణాళిక పై సమీక్షించిన కలెక్టర్



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** పీఎం ధన్ ధాన్య క ృషి యోజన పథకం ప్రణాళిక ను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో పీఎం ధన్ ధాన్య క ృషి యోజన పథకం కమిటీ సభ్యులతో ఆయన సమీక్ష జరిపారు. సహజ సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించడం, రైతుల ఆదాయాలు మరియు గ్రామీణ జీవనోపాధికి మద్దతు ఇస్తూ స్థిరమైన వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించడమే ఆ పథకం ఉదేశ్యం అని ఆయన తెలిపారు. అయితే జిల్లాలో ఆ పథకం అమలుకు సంబంధిత శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన రూపొందించిన ప్రణాళిక- అమలు తీరు గురించి ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పంటల సాగు విస్తీర?ం, పండించే వివిధ పంటల వివరాలు అధికారుల ద్వారా తెలుసుకున్నారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న పథకాలతో పాటు పీఎం ధన్ ధాన్య క ృషి యోజన పథకం లో భాగంగా కొత్త వాటిని అమలు చేయాల్సి ఉంటుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ తెలిపారు. ఈ నెల 3, 4 వ తేదీల్లో పథకం ప్రణాళిక, అమలు గురించి సమీక్ష నిర్వహించేందుకు సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ ఐ. ఏ.ఎస్. నారాయణ పేట పర్యటన కు విచ్చేయుచున్నారని, 3 న జిల్లా కలెక్టరేట్ లో కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించి, 4 వ తేదీన క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారని, అందుకు సంబంధించి సభ్యులు అన్ని వివరాలు, నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఇన్ ఛార్జీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, పథకం నోడల్ అధికారి సాయిబాబా, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, నీటి పారుదల శాఖ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి, డీపీ ఆర్ ఓ రషీద్ పాల్గొన్నారు.

## విజయవంతమైన నేత్ర వైద్య శిబిరం



**కోస్గి సూర్య న్యూస్:** కోస్గి లయన్స్ క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైనట్లు నేత్ర వైద్యులు భాస్కర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం కోస్గి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర శిభిరానికి మండల పరిధిలోని సుమారు 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 25 మందికి కంటి శుక్లాల లోపాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. వీరికి ఉచిత ఆపరేషన్ల కొరకు పాలమూరు లోని రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోస్గి అధ్యక్షులు మహేందర్ గౌడ్,మాజీ అధ్యక్షులు పూర? చంద్రాయాదవ్, కోశాధికారి బెజ్జు వెంకట్ రాములు,మాజీ లయన్ సభ్యులు వెన్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### - మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, సూర్యన్యూస్:** ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి రికార్డులను, స్టాక్‌రూమ్‌లో నిత్యవసర సరుకులను పరిశీలించారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ భోజనం తయారు చేయాలని ఆదేశించారు. భోజనం రుచి నాణ్యతను గురించి విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన విద్యా బోధనతో బాలికలు చదువులో రాణించే విధంగా చూడాల్సిన బాధ్యత బోధనా సిబ్బందిపై ఉందన్నారు. పదవ తరగతి విద్యా విద్యార్థినీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి తగు సూచనలు చేశారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన తనిఖీ బృందం



**చారకొండ, సూర్య న్యూస్ :** రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా తనిఖీ బృందం శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా తనిఖీ బృందం ఉపాధ్యాయుల బోధన విధానం, విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజన పథకం అమలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. తనిఖీ బృందం నోడల్ అధికారి జిహెచ్ఎం వెంకటయ్య మాట్లాడుతూ విద్యా ప్రణాళికను మెరుగుపరిచేందుకు పాఠశాల స్థితిగతులను పరిశీలించేందుకు తనిఖీ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాల విద్య నాణ్యతను పెంపొందించడంతోపాటు విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించి ఉత్తములుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలను సందర్శించిన బృందం పాఠశాల పై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తనిఖీ బృందం సభ్యులు జంగయ్య, బురాన్, సిద్ధార్థ మహాదేవ్, జాన్య, పాఠశాల ఇన్చార్జి జీహెచ్ఎం కోట్ల కమలాకర్ రావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సమిష్టిగా సన్నద్ధం కండి

### - మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మక్తల్ సూర్యన్యూస్:** త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు ప్రతి కార్యకర్త సన్నద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని వారి నివాసంలో జరిగిన మక్తల్ మున్సిపల్ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కెసిఆర్ ప్రభుత్వం హాయంలో మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డుల్లో చేసినటువంటి అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఎన్నికలకు వెళ్లాలని వారు సూచించారు బిఆర్ఎస్ ప్రభుత్వము గతంలో ఎప్పుడూ లేనివిధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు అదే విధంగా మక్తల్ మున్సిపాలిటీని తీసుకొచ్చిన చరిత్ర కూడా బిఆర్ఎస్ పార్టీదాని ఆయన తెలిపారు ఆయా వార్డుల్లోనీ ప్రజలను చైతన్యం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు ఆరు గ్యారెంటీల వాగ్దానాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. ముఖ్యంగా రైతులకు మహిళలకు యువతకు విద్యార్థులకుచేసిన మోసాలను ఓటర్ల దృష్టికి తీసుకు వెళ్లాల్సిన అవసరం ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపైన ఉందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి మోసాలను ప్రజల దృష్టికి క్షుణ?ంగా వివరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు అయ్యా వార్డుల్లో ఉన్నటువంటి ఓటర్ల జాబితాలను క్షుణ?ంగా పరిశీలించి దొంగ ఓట్లు ఉంటే సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన తెలియజేశారు పార్టీ ఆదేశాల అనుగుణంగానే ప్రతి కార్యకర్త నడుచుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి నరసింహ గౌడ్,పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు, ఆయా వార్డులకు సంబంధించిన ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పథకాలను సమర్థవంతంగా అమలు

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, పక్కనబెట్టి సమాజ శ్రేయస్సు తమ కర్తవ్యంగా భావించి పనిచేసే నిజమైన వ్యక్తులు జర్నలిస్టులని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ అన్నారు. జిల్లాలో ప్రజలను అధికారులను అప్రమత్తం చైతన్యపరచడంలో మీడియా ముఖ్యపాత్ర పోషించిందని కలెక్టర్ మీడియా ప్రతినిధులను అభినందించారు. యువత చెడుదారి పట్టుకున్న వారిని మంచి మార్గంలో నడిపే బాధ్యతను మంచి కథనలతో మీడియా తీసుకోవాలని కోరారు. జిల్లాలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే ప్రతి పేదవాడికి అర్హులైన సంక్షేమ పథకాలు అందించే కార్యక్రమాలను జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 2026 సంవత్సరంలో జిల్లాలోని అభివృద్ధి ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలో మీడియా మిత్రులకు వివరించారు. పాఠశాలను తనిఖీ చేసినప్పుడు ఎంతమంది గై హాజరు అయ్యారు అని తెలుసుకొని వారిని మళ్లీ పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం, విద్యార్థుల ఆరోగ్యం గురించి కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, తద్వారానే జిల్లాలో సాధించిన ఫలితాలతో రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానంలో జిల్లాను నిలబెట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికై వచ్చిన దాదాపుగా 3 వేల పైచిలుకు దరఖాస్తులను ప్రతిరోజు ఒక మండలాన్ని తీసుకొని దరఖాస్తుల పరిష్కారానికి నీటి నుంచే శ్రీకారం చుట్టినట్లు, ముందుగా పెంట్లవెల్లి మండలానికి సంబంధించిన భూ దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేసేందుకు 385 ప్రాంతాలను యూనిట్లుగా విభజించి ప్రతిరోజు 4000 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించేలా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని, జిల్లాలో ఎక్కడైనా రైతులకు యూరియా పంపిణీలో నిర్లక్ష్యం వహించిన, రైతులకు ఇతర సరుకులు క్రిమిసంహారక మందులు కొనాలని డిమాండ్ చేసిన షాపులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ మొదటి విడతలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇల్లు నిర్మించుకునే లా ఇందిరమ్మ ఇండ్లు ను మంజూరు చేసి 60 శాతం నిర్మాణ పనులను కూడా పూర్తి చేయడం జరిగిందని, చెంచుపెంటలోని చెంచులకు 1100 ఇండ్లను మంజూరు చేసామని వారు కట్టుకునే పరిస్థితులు లేనందున జిల్లా యంత్రాంగమే నేరుగా ఒక కమిటీని ఏర్పాటు చేసి చెంచుల గృహాలను నిర్మించి పూర్తి చేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న ఎర్రవెల్లి గ్రామ ప్రజలతో స్వయంగా తానే మాట్లాడి వారి డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి వారికి అవసరమైన పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని, ఇప్పటికే కల్వకుర్తి మండల పరిధిలో పునరావాసం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థల సేకరణ చేయడం జరిగిందని, గ్రామ ప్రజల తో నేడు ప్రత్యేకంగా చర్చించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పీఎం ధన ధాన్య యోజనకు నాగర్‌కర్నూల్ జిల్లా ఎంపిక కావడం ద్వారా వ్యవసాయం మరియు వెటర్నరీ శాఖలకు అదనపు నిధులు అందనున్నాయి. అలాగే రైతు భరోసా, ఆరోగ్య భీమా, గృహలక్ష్మి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసే దిశగా ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, తహసీల్దార్లతో సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. ముఖ్యంగా మీడియా ప్రతినిధులు సైతం తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెంట్ ధరించాలని తమ ప్రాణంతో పాటు కుటుంబ ఆర్థిక వ్యవస్థను కుటుంబ సభ్యులను కాపాడుకోవాల్సిన బాధ్యత మీడియాపై కూడా ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మీడియా సమావేశంలో ప్రింట్, మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ)



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ రాంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు కొనసా లమూరు బాలికల ఉన్నత పాఠశాల సందర్శించడం జరిగింది అక్కడ ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ని పరిశీలించడం జరిగింది మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించడం జరిగింది . అలాగే పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులతో వారికి పరీక్షలు దగ్గర ఉన్నందున ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉపాధ్యాయులతో సందేహాలను తీర్చుకోవాలని పరీక్షలకు భయపడకుండా చదువుకోవాలని సమయపాలన పాటిస్తూ సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులతో తీర్చుకోవాలని సూచించడం జరిగింది.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757